

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 30 జూలై 2024 10పేజీలు


# నేను రాను బిడ్డో.... సర్కారు దవాఖానకు.!



సూర్య,రాయికల్

దమ్ముతోటి,దగ్గు తోటి,చలి జ్వరం వచ్చినప్పుడు, మందు గోలీ కొనలేక,సూది మందు వేసుకొనలేక, సర్కారు దవాఖానలో చాలా చౌకగా దొరికే నట అవ్వ పోదాం రావే..సర్కారు దవాఖానకు, మందు లేదు,మాకు లేదు..రోగం చూసే సారు లేడు,నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు.. అన్న చందంగా జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ పట్టణంలోని రాయికల్ ప్రభుత్వ ఆసు పత్రి అంటేనే అటు ప్రజలు, ఇటు వైద్యం చేసే వైద్యులు జంకుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్న..పాలకులు మారుతున్న, ప్రభుత్వాసుపత్రి తలరాత మాత్రం మారడం లేదు. ప్రభుత్వాలు మారుతున్నప్పుడల్లా సంక్షేమ పథకాలు మారుతున్నాయి..

2లో..



- నేతలు మారుతున్న రాతమారని సర్కారు దావఖాన దుస్థితి
- వైద్యులు లేరు,వసతులు కల్పించరు
- జీఓలో కమ్యూనిటీ, అన్నిటిలో ప్రైమరీ హెల్త్ సెంటర్.
- గందరగోళంలో ప్రభుత్వ ఆసుపత్రి
- రాయికల్ మున్సిపల్ లో మూతబడనున్న ప్రభుత్వ దవాఖాన..?
- రాష్ట్ర స్థాయి అధికారులు స్పందిస్తేనే, పరిష్కారం

# సిరిసిల్ల జిల్లా కేంద్రంలో దారుణం

- భార్యను చంపి ఆత్మహత్య చేసుకున్న భర్త
- అనారోగ్యం, కుటుంబ కలహాలే కారణమా?

సూర్య రాజన్న సిరిసిల్ల

2లో..





# ఆర్ఎంపిలపై అధికారుల ఆంక్షలు !

- సూదులు వేయవద్దు.. మందులు రాయవద్దని హెచ్చరికలు
- గ్రామీణ ప్రాంత వైద్యులు సేవలు నిలిపివేతకు సిద్ధం?
- అధికారుల తీరుపై జనాలు ఆగ్రహం

సూర్య-పెద్దపల్లి ప్రతినిధి

జిల్లా ఆరోగ్యశాఖ అధికారులు, మెడికల్ కౌన్సిల్ అధికారులు ఆర్.ఎం.పి పి.ఎం.పి లను తనిఖీలు చేస్తూ భయాందోళనకు గురి చేస్తున్నారు. ఆర్.ఎం.పి , పి ఎం పి వైద్యులు గ్రామాల్లో ఇంజక్షన్లు వేయొద్దు.. మందులు రాయొద్దు ... కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని ఆంక్షలు పెడుతున్నారు. గ్రామీణ వైద్యులుగా కొన్నేళ్లుగా ఉంటూ ఉపాధి కొనసాగిస్తున్నారు. ఇప్పుడు ఇలాంటి దాడులు మొదలవడం వలన ఉపాధి కోల్పోవడంతో పాటు ఎలా ముందుకు సాగాలో అని అయోమయంలో పడ్డారు. అంతేకాక గ్రామీణ ప్రజలకు వైద్యం అందించకపోతే ప్రజలు (మిగతా 2లో)



నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలు










# నేను రాను బిడ్డో.. సర్కారు దవాఖానకు.!

**సూర్య,రాయికల్**

ప్రభుత్వ ఆసుపత్రుల స్థితిగతులు మారుతున్నాయి. కానీ ఇట్టి ప్రభుత్వ ఆసుపత్రి రూపురేఖలు మారడం లేదు వసతులు కల్పన లేదు.దీంతో ప్రజలు సర్కారు దవాఖాన అంటేనే జంకుతున్నారు. ఒకప్పుడు వైద్యం కోసం ప్రజలు సర్కార్ దావకానకు క్యూ కట్టేవారు,కానీ ఇప్పుడు వైద్యులు లేకపోవడంతో, వసతులు కరువవడంతో ప్రజలు సర్కార్ దావకాన పై కన్నెత్తి చూడడం లేదు. జగిత్యాల జిల్లాలోని రాయికల్ మున్సిపల్ పట్టణంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అటు పాలకుల,ఇటు అధికారులు దృష్టి సారించకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రి మూతబడునుందా అనే ప్రశ్న రాయికల్ మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతుంది.

**- జి ఓ లో కమ్యూనిటీ, వసతుల్లో ప్రైమరీ హెల్త్ సెంటర్.**

రాయికల్ గ్రామపంచాయతీగా మండల కేంద్రంగా హోర్టిమట మున్సిపల్ గా ఏర్పడింది.ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు జగిత్యాల జిల్లాలోనే అతిపెద్ద మండలంగా 32 గ్రామాలతో దాదాపు 80 వేలకు పైగా జనాభాతో అటు మండలం గా ఇటు మునిసిపల్ గా పేరుగాంచింది దీనికి అనుగుణంగానే రాయికల్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కు పూర్తి స్థాయిలో కమ్యూనిటి హెల్త్ సెంటర్ గా జీవో వచ్చినా,దానికి తగిన బడ్జెట్,హెడ్ ఆఫ్ అకౌంట్ రాలేదు,స్టాఫ్ రిక్రూట్ మెంట్ కూడా జరగలేదు.సిబ్బంది అందరూ డిప్యూటేషన్ పైన విధులు నిర్వర్తిస్తున్నారు.కాగా గత కొన్ని రోజుల క్రితం జరిగిన బధిలీలలో మొత్తం వైద్యులు బదిలీ అయ్యారు.దీంతో ప్రభుత్వ ఆసుపత్రి మొత్తం వైద్యులు లేక ఖాళీ అయింది.దీనికి తోడు ప్రభుత్వ ఆసుపత్రిలో వసతుల లేమి కొట్టుమిట్టాడుతుంది. ఓ పక్క నిధుల కొరత వెక్కిరిస్తుండగా,మరోపక్క వైద్యులు లేక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అంతంత మాత్రంగానే అందుతున్నాయి.

**డిప్యూటేషన్ వైద్యులే ప్రజలకు దిక్కు..**

ప్రభుత్వం మెడికల్ ఆఫీసర్ల బదిలీలో భాగంగా రాయికల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో పనిచేస్తున్న ఐదుగురు వైద్యులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేయగా,డిప్యూటేషన్ పై విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు వైద్యులు మాత్రమే ప్రజలకు దిక్కయ్యారు.ఇంత పెద్ద మొత్తంలో జనాభా కలిగిన మండల,మున్సిపల్ కేంద్రానికి కనీసం ప్రభుత్వ వైద్యులు లేకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఓ పక్క సీజనల్ వ్యాధులు గ్రామాల్లో ప్రబలుతుంటే,రాయికల్ ప్రభుత్వ సర్కార్ దావకాన లో వైద్యులు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఎండి ఫిజీషియన్,డి జి ఓ,సర్జన్,పీడియాట్రిక్, పలమనాలజిస్ట్,మత్తుమందు వైద్యులు వంటి వివిధ రంగాలకు చెందిన వైద్యులు,పూర్తిస్థాయిలో వైద్య సిబ్బంది,అధునాతన ల్యాబ్, ఎక్స్ రే,ఐ సి యు,వంటి సదుపాయాలు ఉండాల్సి ఉండగా,ఇప్పటికీ ఎలాంటి వసతులు వైద్యులు లేకపోవడంతో ప్రజలు ఇతర ప్రాంతాలకు వైద్య సేవల కోసం వెళుతున్నారు.

**రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తేనే సమస్య పరిష్కారం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నప్పటికీ, రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రికి మాత్రం అట్టి సేవలు దక్కడం లేదు. రాయికల్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను,కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా మార్పు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి ఆసుపత్రికి వైద్యులను,సిబ్బందిని, దానికి అనుగుణంగా బడ్జెట్,వసతులు కల్పించకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రి మూతపడే పరిస్థితి నెలకొందని మండల ప్రజలు వాపోతున్నారు.గత 15 రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఇట్టి సమస్యపై రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ,ఇప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో బదిలీ ప్రక్రియలో భాగంగా వైద్యులు కూడా రాలేదు.ఒకవేళ రాయికల్ ఆసుపత్రికి వైద్యులు వచ్చేందుకు సుముఖంగా ఉన్న వెబ్ ఆప్షన్ లో రాయికల్ ఆసుపత్రి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా చూపెట్టక పోవడంతో రాయికాలకు వైద్యులు రావడానికి ఇష్టపడడం లేదని కొందరు వైద్యులు తెలుపుతున్నారు.

ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి,రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రికి పూర్తిస్థాయి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అన్ని వసతులు కల్పించేలా,వైద్యులు వెంటనే వచ్చేలా ఒత్తిడి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఆర్ఎంపిలపై అధికారుల ఆంక్షలు !

*(మొదటి పేజి తరువాయి)*

ఆగ్రహానికి గురవుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆర్ఎంపీ, పీ ఎంపీలకు శిక్షణ ఇవ్వాలని శిక్షణ పూర్తి తరువాత వారికి సర్టిఫికెట్లు అందించాలని అధికారులను ఆదేశించారు . ఆయన ఆదేశాలతో తొమ్మిది నెలలు శిక్షణ కూడా అందించారు. కానీ ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా ఆర్ఎంపీపీ ఎంపీలను గుర్తించలేదు. ఎన్నికల్లో మాత్రం ఆర్ఎంపీ, పిఎంపీలను వాడుకొని వదిలి వేస్తున్నారు. ఇప్పుడు ఆర్ఎంపి పిఎంపీలు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలపై దాడులు చేయడం వల్ల వారిని రోడ్డుపై పడేయడమే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజలకు చిన్నపాటి వైద్యం అందిస్తూ ఏళ్లుగా జీవనం కొనసాగిస్తున్నారు. కానీ ఇప్పుడు సూదులు వేయద్దు, మందులు రాయొద్దు, సలైన్లు పెట్టొద్దు అనే ఆంక్షలు పెట్టి వారిని హెచ్చరిస్తున్నారు . దీనితో కొన్ని గ్రామాల్లో వైద్య సేవలు నిలిపివేయడంతో సామాన్య ప్రజలు ఆగ్రహానికి గురవుతున్నారు. రాత్రి అనకా పగలనకా గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్నారు. ఆర్ఎంపీ, పీ ఎంపీలు గ్రామాల్లో లేకపోతే చిన్న వైద్య సేవలకు కార్పొరేట్ ఆసుపత్రిలకు పోతే ల్యాబ్ టెస్టులు, ఫీజులు, స్కానింగ్లు అన్ని ఎంత భారం అని ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.



ఆర్ఎంపీలు నిరంతరం ప్రజల మధ్యలో ఉండటంవల్ల ప్రాణాలకు భరోసాగా ఉంటారని వారు ధీమాగా ఉంటున్నారు. కానీ ఆర్ఎంపీ లను వైద్యం చేయకుండా అపి, అధికారుల తీరు చూస్తుంటే కార్పొరేట్ ఆసుపత్రులకు వాంతపట్టేలా ఉంటున్నారని ప్రజలు ఘాటుగానే విమర్శిస్తున్నారు. కార్పొరేట్ ఆసుపత్రి కి పోయి వచ్చిన తర్వాత కూడా ఆర్ఎంపీలే కీలకమని ప్రజలు భావిస్తున్నారు. కార్పోరేట్ ఆసుపత్రికి వెళ్లాక అక్కడ రాసిన ఇంజక్షన్లతోపాటు మందులు చెప్పడానికి గ్రామీణ వైద్యులు లేకుంటే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. చిన్న చిన్న సమస్యలకు కార్పోరేట్ ఆసుపత్రిలకు పోతే డబ్బులు ఎన్ని పెట్టుకోవాలని అంటున్నారు. గ్రామాల్లో నిరుపేద కుటుంబాలు, కూలీలు ఉన్నారని కార్పొరేట్ ఆస్పత్రికి పోకుండా ప్రభుత్వ ఆసుపత్రికి పోతే సమయపాల పాటించి డాక్టర్లు రాత్రిపూట ఎవరు అందుబాటులో ఉంటారని బాహటంగానే విమర్శిస్తున్నారు.

**సేవలు నిలిపి వేసేందుకు సిద్ధం అవుతున్న ఆర్ఎంపీలు...**

జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ దాడులను నిరసిస్తూ పెద్దపల్లి జిల్లాలో గ్రామీణ వైద్యులు మండలం లోని బొంపల్లి, కాసుల పల్లి, పాలితం గ్రామాల్లో ఆర్ఎంపీలు, పీఎంపీలు అందిస్తున్న తమ వైద్య సేవలను ఇప్పటికే నిలిపి వేశారు. దీంతో గ్రామస్తులు వారి వద్దకు వెళ్లి తమకు వైద్య సేవలు నిలిపి వేస్తే ఎక్కడికి వెళ్లాలని వారు ప్రశ్నిం చారు. ప్రైమరీ సెంటర్లు తమకు అందుబాటులో లేవని, ప్రస్తుతం వర్షా కాలం విషజ్వరాలతో ఇబ్బం దులు పడుతున్న తరుణంలో వైద్యాధికారులు ఆలోచన లేని ఇలాంటి పనులను మానుకోవాలని పలు వురు గ్రామస్తులు కోరారు.

**పెద్దపల్లి ఆసుపత్రిలో సరిపడా బెడ్లు లేవు**

**- బాలసాని క్రాంతి లెనిన్**



ఆపద కోసం పెద్దపెల్లి ఆసుపత్రికి వస్తే డాక్టర్ బెడ్కు రాస్తే ఖాళీ లేదంటున్నారని అన్నారు. డాక్టర్లను గట్టిగా ప్రశ్నిస్తే ప్రైవేటు ఆసుపత్రులకు పోవాలని అంటున్నారు. అంతే కాకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమయపాలన పాటించడం వల్ల రాత్రిపూట, మధ్యాహ్నం తర్వాత ఆరోగ్య సమస్యలు వస్తే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ప్రైవే టు ఆసుపత్రులకు వెళ్లితే లక్షల్లో బిల్లులు వసూళ్లు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలో ఆర్ఎంపీల సలహాలద్వారా తాము ఎంతో కొంత ఆరో గ్యాన్ని కాపాడు కుంటున్నామని తెలిపారు. ఈ విషయంపై గ్రామీణ వైద్యులకు మద్దతుగా జిల్లా వ్యాప్తంగా గ్రామాల ప్రజలు ఆందోళన చేసేం దుకు సిద్ధం అవుతున్నట్లు తెలిపారు.

# నేడు రెండవ విడత రైతు ఋణమాఫీ నిధుల విడుదల..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రెండో విడత రుణమాఫీ నిధులను ప్రభుత్వం మంగళవారం విడుదల చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. రెండవ విడతలో రైతులకు లక్ష యాభై వేల వరకు ఉన్న రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో లక్షలోపు ఉన్న రుణాలను మాఫీ చేయగా తాజాగా లక్ష యాభై వేల రుణమాఫీ మంగళవారం ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రెండవ విడత నిధులను మంగళవారం సమీకృత కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో ఉదయం 11 గంటల 45 నిమిషాలకు జిల్లాలోని ప్రజా ప్రతినిధుల సమక్షంలో విడుదల చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## సిరిసిల్ల జిల్లా కేంద్రంలో దారుణం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సోమవారం దారుణం చోటుచేసుకుంది. క్షణిక ఆవేశంలో భార్యను హతమార్చడమే కాక తను కూడా ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చర్చనీయాంశమైంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్లో నివాసం ఉంటున్న దూస రాజేశం,(54) ఆదివారం రాత్రి తన భార్య లక్ష్మి(50) ని బలమైన రాడుతో తలపై కొట్టి హత్య చేయడంతో పాటు తను కూడా ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రాజేశం,లక్ష్మీ దంపతులు పవర్లూమ్ వస్త్ర వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. మొదటి కుమారునికి వివాహం కాగా,కూతురికి కూడా వివాహం జరిగింది. మరో కుమారుని వివాహం కావలసి ఉంది.సిరిసిల్లలో గత కొంతకాలంగా పవర్లూమ్ వ్యాపారం నడవకపోగా, దూస రాజేశం ఇటీవల అనారోగ్యం బారిన పడ్డాడు. రెండు కిడ్నీలు చెడిపోవడంతో దయాలసిస్ చికిత్స తీసుకుంటున్నాడు. ఈ కోవలోనే ఆదివారం పెద్ద కుమారుడు బోనాల పండుగ కోసం అత్తగారింటికి వెళ్ళగా ఇంటిలో భార్య లక్ష్మి, రాజేశం మాత్రమే ఉన్నారు. ఇద్దరి మధ్య ఏం జరిగిందో తెలియదు గానీ బలమైన రాడుతో భార్య లక్ష్మిని హత్య చేసి తను కూడా ఫ్యాన్ కు ఊరవేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అనారోగ్యంతో పాటు క్షనికా వేశమే ఈ దారుణానికి కారణమై ఉంటుందని బంధువులు చర్చించుక ంటున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జాఫర్ ఖాన్ పేట లో ఉచిత వైద్య శిబిరం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం జాఫర్ ఖాన్ పేట గ్రామంలో సీజనల్ వ్యాధు లపై ప్రజలకు అధికారులు అవగా హన కల్పించారు. సోమ వారం గ్రామంలో అధికారులు డ్రై డే నిర్వహించి, నిల్వ నీరున్న ప్రదేశంలో ఆయిల్ బాల్స్ వెదజల్లి అనంతరం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు.108 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మరో 35 మందికి రక్త నమూనాలు సేకరించి వైద్యం చేశారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ ప్రమోద్ కుమార్, కాల్వశ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్ యాదవ్, డాక్టర్ సిహెచ్ భావన,హెచ్ ఈ ఓ ఆరెల్లి లక్ష్మణ్, సతీష్ కుమార్, ఆరోగ్య సహాయకురాలు శాంతా, కవిత, శైలజ, స్వరూప, సదానందం ,ప్రకాష్, బుర్ర రాజ్యలక్ష్మి , రమేష్, పాల్గొన్నారు.

## విష జ్వరంతో బాలుడు మృతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని జాఫర్ ఖాన్ పేటలో విష జ్వరంతో సాయి సాత్విక్13 తో మృతి చెందాడు. సాయి సాత్విక్ కు జ్వరం రావడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కుతరలిస్తుండగా ఆదివారం రాత్రి మార్గమధ్యలో మృత్యువాత పడినట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు.

## హైదరాబాద్ తరలి వెళ్లిన పద్మశాలి సంఘం నాయకులు

**సూర్య - సుల్తానాబాద్**

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికలు ఆగస్టు 18 నిర్వహించనున్న నేపథ్యంలో అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న వల్లకాటి రాజకుమార్ నామినేషన్ వేస్తున్న సందర్భంగా ఆయనకు మద్దతుగా పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శి అయిల రమేష్, ఉపాధ్యక్షుడు సాయిరి మహేందర్ ల ఆదేశాల మేరకు యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు యాదగిరి ఆధ్వర్యంలో జిల్లా సంఘం నాయకులు సోమవారం హైదరాబాద్ కు తరలి వెళ్లారు. ఈ ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలువురు రాష్ట్ర సంఘం నాయకులు మాట్లాడుతూ పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని, ప్రభుత్వ పరంగా పద్మశాలీలకు చెందాల్సిన సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని, చేనేత కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం చేయూత అందించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సంఘటితంగా పోరాడి పద్మశాలీల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం నాయకులు సామల రాజేంద్ర ప్రసాద్, దూడం ఆంజనేయులు, అడిచెర్ల స్వతంత్ర్య కుమార్, చిలువేరు సంపత్, మోర మనోహర్, వేముల చిరంజీవి పాల్గొన్నారు.



# తీగల వంతెన, నిర్మాణంతో
# కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్‌కు ఎలాంటి సంబంధం లేదు

**- మేయర్ యాదగిరి సునీల్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నగరంలోని తీగెల వంతెన ప్రాజెక్టుకు కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్, నగరపాలక సంస్థ కు ఎలాంటి సంబంధం లేదని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు స్పష్టం చేశారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పై వస్తున్న పత్రిక మాద్యమ కథనాల పై సోమవారం రోజు మేయర్ యాదగిరి సునీల్ రావు స్పందించారు. పత్రిక ప్రకటన ద్వారా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ....నగరంలోని మానేరు వాగు పై గంతంలో రోడ్డు భవనాల శాఖ ఆధ్వర్యంలో తీగల వంతెనను నిర్మాణం చేయడం జరిగింది. తీగల వంతెన ప్రణాళిక, నిర్మాణం కు నగరపాలక సంస్థ, కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ కు ఎలాంటి సంబంధం లేదని తెల్చి చెప్పారు. రోడ్డు భవనాల శాఖ వారి పరిదిలోనే తీగల వంతెనకు అనుమతి ఇవ్వబడి నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం తీగల వంతెన నిర్వాహణ పూర్తి బాధ్యతలు ఆర్%డ%బి శాఖ అధికారులే చూస్తున్నారని అన్నారు. అంతే కాకుండా నగర వ్యాప్తంగా 14.5 కి. మీ మేర ఉన్న ప్రధాన రహదారులు, పలు చోట్ల డ్రైనేజీల కల్వర్టులు కూడ రోడ్డు భవనాల శాఖకు చెందినవే అని తెలిపారు. తీగల వంతెనకు, ప్రధాన రహదారులకు నగరపాలక సంస్థ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ తో సంబంధం లేదని తెలిపారు. వీటి పూర్తి నిర్వాహణ బాధ్యతలు ఆర్%డ%బి శాఖనే చూడటం జరుగుతుందని అన్నారు. ఇటీవ



పత్రికలు, మాద్యమాల్లో వస్తున్న కథనాలు పూర్తిగా అవాస్తవమని మేయర్ తేల్చి చెప్పారు. నగరంలోని అంతర్గత రోడ్లు, డ్రైనేజీలకు మాత్రమే నగరపాలక సంస్థ కు సంబంధం ఉందని వాటి విషయంలోనే పూర్తి స్థాయి బాధ్యతలు నగరపాలక సంస్థ కు ఉన్నాయని తెలిపారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ పరిదిలో నగర వ్యాప్తంగా జరిగే అభివృద్ధి పనులపై మా ప్రత్యేక దృష్టి ఉందని... ఎక్కడ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నగరపాలక సంస్థ ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీస్కుంటుందని తెలిపారు. నగరంలోని అంతర్గత రోడ్లు, డ్రైనేజీల పట్ల ప్రత్యేక శ్రద్ద వహించి నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ఇప్పటికే 60 డివిజన్ ల పరిదిలో నగరపాలక సంస్థ కు సంబంధం ఉన్న ప్రతి రోడ్డు, డ్రైనేజీ కల్వర్టులను తనిఖీ చేసి పరిశీలించి... అస్తవ్యస్త రోడ్లను, శిథిలమైన డ్రైనేజీలను మరమ్మతులు చేసేందుకు చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. ప్రజలు, కార్పోరేటర్ల ద్వారా మా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించి ప్రజలకు సౌకర్యంగా ఉండేలా చూస్తున్నామని తెలిపారు. నగరంలో పలు డివిజన్ లలో సీఎం అస్యూరెన్స్ కి సంబందించి పనులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని గతంలోనే మా పాలకవర్గం పనులు ప్రారంభం చేసినప్పటికీ వర్షకాలం దృష్ట్యా వాటి పనులు పూర్తి కా లేదన్నారు. ప్రస్తుతం సీఎం అస్యూరెన్స్ పనులు ప్రారంభమై పలు కారణాలతో నిలిచిన చోట మాత్రమే వర్షాల వల్ల అక్కడక్క నీరు నిలిచి కొంత ఇబ్బంది ఎర్పడిందని తెలిపారు. పనులు జరుగుతున్న చోట ప్రజలు కాస్త సంయమానం పాటించి నగరపాలక సంస్థ అభివృద్ధి కి సహాకరించాలని తెలిపారు. వాటి పనులు వర్షాలు కొంత తగ్గుముఖం పట్టగానే సాధ్యమైనంత వరకు వేగవంతంగా పూర్తి చేస్తామని ఆ దిశగా సంబంధిత కాంట్రాక్టర్లకు తగిన ఆదేశాలు ఇచ్చామన్నారు. కానీ నగరపాలక సంస్థ కు తీగెల వంతెనకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఆర్ %డ%బి కి చెందిన ప్రధాన రహాదారులు, డ్రైనేజీ కల్వర్టులు శిథిలావస్తకు చేరడంతో ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని... వాటి అభివృద్ధి పనుల బాధ్యత కూడ రోడ్లు, భవనాల శాఖ బాధ్యత అన్నారు. అలాంటి ప్రదేశాల పై ఆర్%డ%బి శాఖ ప్రత్యేక దృష్టి పెట్టి మరమ్మతు పనులు చేయాలని చాలా సార్లు నగరపాలక సంస్థ ద్వారా పై అదికారులకు తెలిపామన్నారు. వాటి వల్ల నగరపాలక సంస్థకు కూజ ఎలాంటి సంబంధం లేదని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడిగా కల్లేపల్లి లక్ష్మయ్య నియామకం

**సూర్య కరీంనగర్ టౌన్**



కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా గా మొగిలిపాలెం మాజీ సర్పంచ్, సీనియర్ న్యాయవాది కల్లేపల్లి లక్ష్మయ్యని నియమిస్తూ టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ %ఎ% ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. వైస్ చైర్మన్లుగా వడ్లూరి కృష్ణ, ప్రదీప్ కుమార్ రాజు కన్వీనర్లుగా కొత్తకొండ శంకర్, లింగంపల్లి శ్రీకాంత్, ఎండి నవాజ్, జాయింట్ కన్వీనర్లుగా తుమ్మ ప్రభాకర్ రాయికంటి కుమార్, ఐతు సృజన్, బొడ్డు రాజు, ముఖ్య సలహాదారులుగా సింగిరెడ్డి లక్ష్మారెడ్డి, లుక్కా రాజేశం, ఎస్ కిషన్ ల ను నియమించారు. జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ తమ మీద నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ కి, స్టేట్ జాయింట్ కన్వీనర్ భూక్య రజనీష్ కి, ఈ నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## వెలిచాల రాజేందర్ రావుని కలిసిన అర్బన్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులు

**సూర్య కరీంనగర్ టౌన్**



కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావుని అర్బన్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అసోసియేట్ చైర్మన్ గడ్డం విలాసరెడ్డితో పాటు అర్బన్ బ్యాంక్ PIC సభ్యులు మడుపు మోహన్, ముక్క భాస్కర్, విద్యాసాగర్, బ్యాంకు C EO శ్రీనివాస్ పాల్గొన్నారు. బ్యాంక్ అభివృద్ధికి ఎల్లవేళలా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని రాజేందర్ రావు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## ముత్యాల పోచమ్మ తల్లిని దర్శించుకున్న వెలిచాల

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణం పద్మనగర్ డివిజన్ మానేరు డ్యాం కట్ట దగ్గర గల ముత్యాల పోచమ్మ తల్లిని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు సోమవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాల సమృద్ధిగా కురవాలని పాడి పంటలు బాగా పండాలని కోరారు.ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా అసెంబ్లీ ఇన్చార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్,కరీంనగర్ జిల్లా బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, కరీంనగర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మడుపు మోహన్ ఆలయ చైర్మన్ గడ్డం శ్రీరాములు, ఆలయ కమిటీ మెంబర్స్ తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన ప్రధమ వార్షికోత్సవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ లో పదవ తరగతి 1993 -94 బ్యాచ్ కారా?నా గడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కు చెందిన పూర్వ విద్యార్థులు తమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని (30 వ సంవత్సరం) ముగించుకొని సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా, ఈరోజు ప్రధమ వార్షికోత్సవ సమావేశాన్ని నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు విజయవంతం చేసి చిన్ననాటి తీపి జ్ఞాపకాలను తిరిగి నెమరు వేసుకుంటూ ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా, ఆనందంగా గడపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు , ఆనందరాజు, సతీష్ ,నాగరాజు,రాజ్ కుమార్, నవీన్ రాజు, నదిముద్దీన్, నైముద్దీన్, ఖలీల్, కుమారస్వామి నరహరి, శ్రీనివాస్, రామకృష్ణ ,సంపత్, మాధవి సునీత, సరిత, స్నేహలత సురేష్, , తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



## ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుడు దేవుడితో సమానం

**-సర్దార్ రవీందర్ సింగ్ మాజీ మేయర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నగరంలోని ఆరోవ డివిజన్ లోని సదశివపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రదానో ఉపాధ్యాయడు గర్శకుర్తి రవీందర్ పదవీ విరమణ సందర్భంగా వారి మిత్రబృందం ఎర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ పాల్గొన్ని మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో ఉపాధ్యాయడు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. ప్రతి పిల్లవాడు తల్లి ఒడినుండి సరాసరిగా ఉపాధ్యాయుని సంరక్షణ లోకి వెళ్లిపోయాడు బిల్ కలెక్టర్ నుండి బిల్ క్లింటన్ వరకు ఉపాద్యాయుల చేతిలో విధ్యాభ్యాసం చేసిన వారే ఈ సమాజాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దిన ఘనత ఉపాద్యాయులకే చెల్లుతుంది అని వారు అన్నారు. విద్యార్థులకు మంచి మార్గదర్శకత్వాన్ని అందించడమే కాకుండా వారు అసాధారణ వ్యక్తులుగా మారడానికి సహాయపడుతుంది. ఉపాధ్యాయలేనను ఈ సమాజంలో అందరూ ఆరాధించే గౌరవించేది గురువులను మాత్రమే అని వారు అన్నారు. పదవీ విరమణ పొందుతున్న గర్శకుర్తి రవీందర్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి మిగిలిన జీవితం కూడ అనందమాయం కావాలని భగవంతుని కోరుకుంటున్నాను అని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ పాలు ఉద్యోగ ఉపాద్యాయ సంఘాల నాయకులు PRTU నాయకులు జీవన్ రెడ్డి, SGT నాయకులు మహిపాల్ రెడ్డి, DDFనాయకులు చంద్రమౌళి, మనకోండూర్ MNO శ్రీనివాస్, మన్నేంపల్లి మాజీ ఉప సర్పంచ్ పోన్నం అనిల్ గౌడ్, గర్శకుర్తి విధ్యసాగర్, తిరుపతయ్య, గన్నేరువరం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణ తీగలగుట్టపల్లి డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు మూల రవీందర్ రెడ్డి తల్లి ఇటీవల అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు సోమవారం వారి ఇంటికి వెళ్లి రవీందర్ రెడ్డిని పరామర్శించారు.వారి తల్లి చిత్రపటనికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మకర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## న్యూ నవోదయ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని న్యూ నవోదయ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న విద్యార్థులు 32 సంవత్సరాల తరువాత సోమవారం ఒకచోట కలుసుకున్నారు. 1991-92 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరి కొంతమంది వ్యాపారం, ఇతర రంగాల్లో స్థిరపడ్డారు. వీరంతా కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యాబుద్దులు నేర్పిన గురువులను, తోటి మిత్రులను ఆత్మీయంగా పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గురువులను శాలువా, మెమోంటోలతో సన్మానించారు. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను, గురువులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శ్రీనివాస చారి, శ్రీనివాస రాజు, దేవేందర్ రెడ్డి, శ్రీధర్ రాజు, రత్నాకర్, శేఖర్ రావులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. మధుర జ్ఞాపకాలను తమ సెల్ ఫోన్ లలో బంధించుకొని సందడిగా గడిపారు. పూర్వ విద్యార్థులు కిరణ్ కుమార్, శ్రీనివాస్, శ్రీధర్, విజయ్, ఇంద్రసేనారెడ్డి, నరేందర్, ప్రదీప్, కృష్ణవేణి, సంతోష్ రెడ్డి, లక్ష్మణాచారి, మల్లారెడ్డి, మనోహర్, తిరుపతి పాల్గొన్నారు.



# సెల్ ఫోన్ పోతే ఆందోళన వద్దు

## - ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు
## - పోగొట్టుకున్న, చోరికి గురైన 411 మొబైల్ ఫోన్ల అందజేత
## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**



జిల్లాలో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి మొబైల్ ఫోన్ల రికవరీ కోసం జిల్లాలో ప్రత్యేక టీంను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం పోర్టల్ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 411 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని, ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే CEIRపోర్టల్ ( https://www.ceir.gov.in) నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి CEIR వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని CEIR వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో CEIRఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత ఆధారం గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు. ఇది వ్యక్తిగత సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను IMEIనంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని ఆ ఫోన్ స్టేటస్ తెలుస్తుంది అన్నారు. అదేవిధంగా ఎవరికైనా సెల్ఫోన్స్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు.

## గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ బలోపేతం చేయాలి

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలో సోమవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొబ్బల వేణు గోపాల్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన పునర్నిర్మాణంలో భాగంగా ఎమ్మార్పీఎస్ గ్రామ గ్రామాన బలోపేతం చెయ్యాలని,ప్రతి గ్రామంలో జండా గద్దెలు నిర్మించి ఎమ్మార్పీ జెండా ఆవిష్క రణలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మా ర్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ నక్క సతీష్ మాదిగ,కో కన్వీనర్ పోడేటి సునీల్,జిల్లా ప్రచార కార్యదర్శి కొల్లూరి సురేందర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బాపురపు నరసన్న,పాలెపు బాలరాజు,పడిగెల నరసింహ, చిలుముల శ్రీనివాస్,పాలెపు గణేష్, మారంపెల్లి గంగారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వ్యవస్థల వైఫల్యం వల్లనే దుర్ఘటన

### -విద్యార్థి పోషకుల జేపీసీ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**



కోచింగ్ సెంటర్ ను ముంచెత్తిన వరదలో ముగ్గురు సివిల్స్ ఆశావహులు దుర్మరణం పాలవడం వ్యవస్థల వైఫల్యమేనని తెలంగాణ విద్యార్థి పోషకుల జేపీసీ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు. సోమ వారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆయన విలేఖరులతో మాటాడారు. అసురక్షిత నిర్మాణం,పేలవమైన భవన నిర్మాణ ప్రణా ళిక,సంస్థల బాధ్యతా రాహిత్యం వల్ల సామాన్య పౌరులు తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ కలలను సాకారం చేసుకునేందుకు దూర ప్రాంతాలనుంచి ప్రధాన నగరాలకు చదువు కోవడం,పోటీ పరీక్షలకు సిద్ధం కావడం కోసం వెళ్లే విద్యార్థుల జీవితా లను వారి నుంచి లాగేసుకుంటు న్నారని అంటే నిర్లక్ష్యం,నిర్వహనారాహిత్యం పరాకాష్ట అని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు తమ అసోసియేషన్ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని అన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

**సూర్య జగిత్యాల**



జగిత్యాల అర్బన్ మండలం లోని శంకులపల్లి గ్రామంలో సోమవారం జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ పరిసరాల పరిశుభ్రత పై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో అనవసర నీటి నిలువలు ఉన్నచో దోమల వృద్ధి జరుగునని వాటి ద్వారా విష జ్వరాలు వచ్చే అవకాశాలు చాలా ఉన్నాయి అని ఈసందర్భంగా తెలిపారు.

## చిన్నారికి ఆర్థిక సహాయాన్ని అందించిన లయన్స్ క్లబ్

**సూర్య -కోరుట్ల2**



లయన్ క్లబ్ ఆఫ్ కోరట్ల ఆధ్యర్యంలో చిన్నారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కారు ఏక్సిడెంట్ లో కోరుట్ల కు చెందిన చిన్నారి గాంధారి శ్రీ విద్యకి చేయి విరగడంతోలయన్స్ క్లబ్ ఆఫ్ కోరట్ల వారి సహకారంతో ఈ రోజు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది. ఈ ఆర్థిక సహాయం లో శ్రీగద్దె నరేంద్ర 1000/- రూపాయలు, పోలస రవీందర్ 1000/- రూపాయలు, పోతని నవీన్ కుమార్ 1000/- రూపాయలు, కుమార స్వామి 500/రూపాయలు, లయన్స్ క్లబ్ ఆఫ్ కోరట్ల తరుపున 1500/- రూపాయలు మొత్తం 5000/- ఆ చిన్నారికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అద్యక్షులు కుందవరపు మహేందర్, కార్యదర్శి శ్రీగద్దే నరేంద్ర, కోశాధికారి కొమ్ముల జగపతి రెడ్డీలు పాల్గొన్నారు.

## వాల్మీకి ఆవాసంలోని విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంప్ వాల్మీకి ఆవాసం లోని పిల్లలకు మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంతసురేష్ సోమవారం పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి ఆవాసం సేవాభారతి అందిస్తున్న సేవలు ప్రశంసనీయం అన్నారు. మీరంతా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించా లని, మునుముందు వాల్మీకి ఆవాసం సంస్థకు ఎప్పుడు సహయ సహకారాలు అందించడానికి ముందుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,ఉపాధ్యక్షులు వొల్లెం మల్లేశం,కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి,అవాస కార్యదర్శి మధన్ మోహన్ రావు,మాజీ ఏ ఎం సి డైరెక్టర్ చెట్ పెల్లి మోహన్ రెడ్డి,ఆవాస కమిటీ సభ్యులు వెంకటేశ్వర్ రావు,బిఆర్ఎస్ పార్టీ పట్టణ యూత్ వైస్ ప్రెసిడెంట్ ప్రణయ్,సెక్రటరీ ప్రతాప్, నాయకులు భగవాన్, చరణ్, మనోజ్, మణికంఠ పాల్గొన్నారు.

## ప్రమాద రహిత వారోత్సవాల్లో భాగంగా ఫ్యామిలీ కౌన్సిలింగ్

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల ఆర్టిసి డిపోలో ప్రమాద రహిత వారోత్సవాల్లో భాగంగా డిపో మేనేజర్ సూచన మేరకు ట్రాఫిక్ సూపర్డెంట్ వర్జిల్లాల్ ఆధ్వర్యంలో సోమవారం ఫ్యామిలీ కౌన్సిలింగ్ దేను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డ్రైవర్లు వారి ఫ్యామిలీలతో కౌన్సిలింగ్ కు హాజరు కావడం జరిగింది. వారి ఫ్యామిలీలను ఉద్దేశించి ప్రమాదాల నివారణకై సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, ఆఫీస్ సూపర్వైజర్లు, ట్రాఫిక్ సూపర్వైజర్లు, మెకానిక్ సూపర్వైజర్లు, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య వాహనాలు, సిబ్బంది విధుల పరిశీలన

**సూర్య జగిత్యాల**



పారిశుధ్య నిర్వహణ పనులను జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య సోమవారం పరిశీలించారు. జగిత్యాల పట్టణ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను, పారిశుధ్య నిర్వహణ పనులు పరిశీలించారు. ముందుగా మున్సిపల్ వాహనాలను పరిశీలించి చెత్త తరలింపు వాహనాల డ్రైవర్లతో మాట్లాడారు. వాహనాల సంఖ్య ఎంత చెత్త సేకరణపై మరమ్మతులకు గురైన వాహనాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ సిబ్బంది అటెండెన్స్ పరిశీలించారు. ప్రతి కార్మికుడి హాజరు నమోదు తప్పనిరిగా చేయాలన్నారు. కొత్త బస్టాండ్ ప్రాంతంలోని వాటర్ ట్యాంక్ పరిశీలించి కార్మికుల హాజరు పట్టిక పరిశీలించారు. పారిశుధ్య వాహనాలకు మరమ్మత్తులు ఉంటే వెంటనే తమ పై అధికారులకు తెలిపి మరమ్మత్తులు చేయవలసిందిగా సూచించారు. వాహనాలను తమ సొంత వాహనాలు లాగా చూసుకొని విధులకు ఆటంకలకుండా చూసుకోవాలని సూచించారు.

## రియల్ ఎస్టేట్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా రంగు శ్రీనివాస్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణ రియల్ ఎస్టేట్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా రంగు శ్రీనివాసు గెలుపొందాడు. ఆదివారం పట్టణంలోని భారత్ పబ్లిక్ స్కూల్లో సంక్షేమ సంఘం ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్షుడిగా శ్రీనివాసు పోటీ చేయగా ఆయనకి ప్రత్యర్థిగా చొప్పరి రాజయ్య పోటీలో ఉన్నాడు. ఫలితాలలో శ్రీనివాస్ కు నూట ఎనభై రెండు ఓట్లు రాగా ప్రత్యర్థి రాజయ్య 120 ఓట్లు సాధించాడు. ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ జమాల్, వీరబత్తిని గంగాధర్ పై 29 ఓట్ల ఆదిక్యం తో గెలుపొందాడు. నూతన అధ్యక్ష కార్యదర్శులను సంఘ సభ్యులు, నాయకులు పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ సంఘ సభ్యులకు ఎటువంటి సమస్యలు ఎదురైనా తాను ముందుండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఇక్కడ శివ, గోలి రమణ, అబ్దుల్ రహీం, కిషన్ గౌడ్, కోరు కంటి రాము, గుమ్మల శ్రీను,చర్లపల్లి తిరుపతి, ఆరెశంకర్, గుర్రం రాము,మాణిక్యం గంగాధర్, కొంక సత్యం, జంగ తిరుపతి, శేఖర్, షాకీర్, చంద్రయ్య, లక్ష్మణ్, ధాత్రిక శ్రీను, వసంతరావు, అల్లావుద్దీన్, అమీర్, శ్రీధర్ రెడ్డి, ఎనుగంటి రవి, చాంద్, శ్రీను, హైమద్, రవి, ఇతర సభ్యులు ఉన్నారు. కోలగాని శ్రీనివాస్, కోటగిరి తుక్కయ్యలు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు

## జ్ఞానపీఠ సినారేకు జయంతి నివాళి

**సూర్య జగిత్యాల**



తెలంగాణ జ్ఞానపీఠ సినారే తెలుగు సాహితీ ప్రపంచంలో మహాకవిగా, పాటల రచయితగా ఎనలేని సేవలు అందించిన మహొన్నత వ్యక్తి సినారే జయంతి సందర్భంగా జగిత్యాల కళాశ్రీ సాహితీ వేదిక అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో సోమవారం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన సాహిత్యాన్ని, పాటలను కవులు, కవయిత్రులు మననం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కవయిత్రులు మద్దెల సరోజన, అయిత అనిత, కటుకం కవిత, లక్కారాజు శ్రీలక్ష్మి, మాడిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ శ్యామ్ సుందర్, ఓదెల గంగాధర్, ములస్థం లావణ్య, కల్లపెల్లి సరళ, రుద్ర మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## కిడ్జీ పాఠశాలలో ఘనంగా బోనాల పండగ

**సూర్య కథలాపూర్**



మండల కేంద్రంలోని కిడ్జీ ఎలైట్ పాఠశాల ఆద్వర్యంలో సోమవారం బోనాల పండగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మోర్తాడ్ ఉదయ్ ఆద్వర్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భక్తిశ్రద్ధలతో పూజలో పాల్గొని బోనాలను అమ్మ వారికి సమర్పించారు. ఈ సందర్భంగా పిల్లలకు తెలంగాణ కు ప్రత్యేకమైన బోనాల పండగ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కో ఆర్డినేటర్ ఉమేష్,ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

మంగళవారం 30 జూలై 2024 5


# ప్రతి పేదవారికి ఇల్లు మంజూరు చేయడమే ఎమ్మెల్యే లక్ష్యం.

## - అసౌకర్యాలు పూర్తి చేసి డబుల్ బెడ్ రూమ్ ల పంపిణీ. - మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్య గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం తో పాటు నియోజకవర్గంలోని ప్రతి పేదవారు కలలుగన్న ఇంటి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడమే పెద్దపెల్లి ఎమ్మెల్యే లక్ష్యమని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పాండవుల గుట్టపై నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను కాంగ్రెస్ నాయకులతో కలిసి సారయ్య గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా ఇంతవరకు మండలంలో ఇండ్లు లేని ఏ ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేక పోయింద అన్నారు. కోట్ల రూపాయలతో డబుల్ బెడ్ రూములు నిర్మించి పేర్లను ప్రకటించిన అప్పటి ప్రభుత్వం చివరి వరకు ఎవరికి కూడా డబల్ బెడ్ రూములు కేటాయించలేక పోవడం శోషనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల తర్వాత ఇల్లు లేని వారందరికీ ఇండ్లు ఇవ్వనున్నారన్నారు. అందులో భాగంగా పెద్దపల్లి



ఎమ్మెల్యే ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల ప్రకారం మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూములు పరిశీలించడం జరిగిందన్నారు. సుమారు 2 40 వరకు నిర్మించిన డబుల్ బెడ్ రూములకు విద్యుత్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ, కిటికీలు, తలుపులు, మంచినీరు అందించేందుకు వాటర్ ట్యాంకు సీసీ రోడ్లు తదితర సౌకర్యాలు ఏ ఒక్కటి కూడా కల్పించలేదని వాటన్నింటినీ పూర్తి చేసి నిరుపేదలకు ఇండ్ల పంపిణీ చేస్తామన్నారు. డబుల్ బెడ్ రూమ్ లలో ఉన్న అసౌకర్యాలను గుర్తించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి పూర్తిస్థాయిలో డబుల్ బెడ్ రూముల్లో సౌకర్యాలు కల్పించి నిరుపేదలకు ఇండ్లు ఇచ్చేందుకు ఎమ్మెల్యే సుముఖంగా ఉన్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఈ అసౌకర్యాలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి నిధులు మంజూరు చేసి డబుల్ బెడ్ రూమ్ లలో మిగిలి ఉన్న పనులు పూర్తి చేయించి ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇచ్చేందుకు రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజనవేన సదయ్య, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య , కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎండి మునీర్, మాజీ ఎంపీటీసీ బంగారు రమేష్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మాజీ ఎంపీటీసీ పోట్యాల మొండయ్య, నాయకులు గోలి సుధాకర్, కాసర్ల మల్లారెడ్డి,కొంతం మధుకర్, రాణవేన క్రాంతి, తాండ్ర సురేష్, ఎల్లేష్, గోవర్ధన్ , ప్రభాకర్,ఎనగంటి నవీన్,రవితేజ, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితులకు జైలుశిక్ష

**సూర్య ఓదెల**

ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన వివాహిత హత్య కేసులో నిందితులకు ప్రిన్సిపాల్ జిల్లా సెషన్ జడ్జి పెద్దపల్లి కోర్టులో కేసు విచారణ జరగగా నిందితుల పై నేరం రుజువు కావడంతో నిందితులకు 10 సంవత్సరాల కఠిన కారగార శిక్షతోపాటు ఒక్కొక్కరికి 6000 రూపాయల జరిమానా విధించారు. వివరాల్లోకి వెళ్తే అలుగునూర్ గ్రామానికి చెందిన యాట కుమారస్వామి తన పెద్ద కూతురు అయిన లావణ్యను కొలనూర్ గ్రామానికి చెందిన వీర్ల రవీందర్ కు ఇచ్చి 2013 సంవత్సరంలో వివాహం చేసినారు. వివాహ సమయంలో కట్నం కింద పది లక్షలు, 10 తులాల బంగారం, ఇతర లాంఛనాలు ఇచ్చి ఘనంగా వివాహం చేశారు. పెళ్లి అయినా మూడు నెలలకు లావణ్యను అదనం కట్నం కోసం భర్త రవీందర్, అత్త రాజమ్మ, మామ కొమురయ్య, బావ కుమారస్వామి, తోడికోడలు భారతి శారీరకంగా మానసికంగా వేధించడంతో తీవ్రంగా కొట్టడంతో ముక్కు, చెవుల నుండి రక్తం రావడంతో ఇట్టి విషయం తల్లిదండ్రుల కు ఫోన్ ద్వారా తెలియజేయడంతో వారు వచ్చి లావణ్యను కరీంనగర్ హాస్పిటల్ కు తరలించారు. కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కుటుంబ సభ్యులను కౌన్సిలింగ్ చేసి పెద్ద మనుషుల మధ్య మాట్లాడుకుని మా పొరపాటు జరిగింది అని రవీందర్ కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో లావణ్య మళ్ళీ అత్తగారింటికి వచ్చింది. మళ్లీ కొన్ని రోజుల తర్వాత లావణ్యను మదనపు కట్నం గురించి హింసించి అందరూ కలిసి కొట్టడంతో తల్లిదండ్రులకు ఫోన్ చేసింది. వారు వచ్చి లావణ్య ను తీసుకు వెళ్లడానికి ప్రయత్నించడంతో భర్త రవీందర్, కుటుంబ సభ్యులు గొడవ చేసి లావణ్యను కొట్టి కిరోసిన్ పోసి నిప్పు అంటించడం తో కాలిన గాయాలతో లావణ్య ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ లావణ్య మరణించడంతో భర్త, కుటుంబ సభ్యులపై అప్పటి డి.ఎస్.పి పి వేణుగోపాల్ రావు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు తరలించారు. నిందితులకు 10 సంవత్సరాల శిక్ష ఖరారు కావడంలో వృద్ధురాలు బంధువులు ఆనంద వ్యక్తం చేశారు. నేరస్తులకు శిక్ష పడడానికి ముఖ్య పాత్ర వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి జ్యోతి సాక్ష్యం ప్రవేశపెట్టి తన వాదనలు వినిపించి నేరాన్ని రుజువు చేయడంలో కీలక పాత్ర పోషించారు. పెద్దపల్లి డిసిపి చేతన ఐపీఎస్, జి కృష్ణ ఏసిపి పెద్దపల్లి పర్యవేక్షణ లో సాక్షులను ప్రవేశపెట్టడానికి సహకరించిన సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై అశోక్ రెడ్డి పోత్కపల్లి, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్ పోత్కపల్లి, ప్రాసిక్యూషన్ బృందానికి రామగుండం కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపీఎస్ అభినందనలు తెలిపారు.

# బడ్జెట్ లో మత్స్య కార్మికులను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

## -మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్ తాళ్ళ తిరుపతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి నిధులు కేటాయించకపోవడం సరికాదని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ తాళ్ళ తిరుపతి అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటులో మత్స్య కార్మికులు తమ వంతు సహకారం అందించిన విషయం మరవరాదన్నారు. ఈ శాఖలో ముదిరాజ్, బెస్త, ఎస్సీ, ఎస్టీ మొదలైన అన్ని బలహీనవర్గాల కులాలు ఉన్నందున ప్రభుత్వంలో మత్స్యశాఖ అతి కీలకమైన, మా మత్స్య శాఖకు నిధులు కేటాయించకపోవడం



శోచనీయమన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు అయిన ఇప్పటి వరకు చేప పిల్లల పంపిణీ ఊసే లేదన్నారు. గత ప్రభుత్వం మత్స్య శాఖకు నిధులు కేటాయించడమే కాకుండా కార్మికుల జీవనోపాధికి అనేక ప్రజా పథకాలను (వెహికల్స్, బైక్స్ పడవలు వలలు ఐస్ ఫ్యాక్టరీ కోల్డ్ స్టోరేజ్ బాక్సలు రక్షణ వలయాలు) ప్రవేశపెట్టడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మత్స్య కార్మికుల కుటుంబాలను దృష్టి లో పెట్టుకొని మత్స్యశాఖ కు నిధులు కేటాయించే విధంగా చొరవ చూపాలని, రాష్ట్రంలోని మత్స్య కార్మికులను ఆదుకోవాలని కోరారు. అలాగే ముదిరాజ్లను బీ సీ డి నుండి బీసీ ఏ లోకి మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. 55 సంవత్సరాలు నిండిన మత్స్యకారులకు ప్రభుత్వం పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో రొంపికుంట గ్రామ మత్స్యకార సొసైటీ ఉపాధ్యక్షులు రాచకొండ రవి, కోశాధికారి చొప్పరి తిరుపతి, డైరెక్టర్లు బూతగడ్డల శ్రావణ్, కొండిల్ల సతీష్, తాళ్ళ రాజేష్, చొప్పరి సతీష్, తాళ్ళ కనకయ్య లు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కేంద్రానికి చెందిన మారం రమేష్ రెడ్డి (30) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు, మృతుడి తల్లి మారం పద్మ తెలిపిన వివరాల ప్రకారం మా కొడుకు రమేష్ రెడ్డి ఎంబీఏ పూర్తి అయిపోయి మూడు సంవత్సరాలు అవుతున్న ఎలాంటి ఉద్యోగం చేయకుండా ఇంట్లోనే ఉండుకుంటూ పనులకు కూడా రావడం లేదని అప్పుడప్పుడు ఏదో ఒక పని చేసుకుని బ్రతకాలి అని చెప్పుకుంటూ ఉండేవారమని అదే విధంగా సోమవారం ఉదయం ఎనిమిది గంటల సమయంలో మా భర్త మా కొడుకును పొలం పనికి రావాలని కోరగా రాకపోవడంతో మా భర్త పొలం పనికి వెళ్లాక ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఉండగా ఇంటి ప్రక్క వారు గమనించి మాకు సమాచారం అందించగా వెంటనే మేము పెద్దపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన డాక్టర్లు చనిపోయాడని నిర్ధారించారు. నా కొడుకు మరణం పై ఎవరి పైన ఎలాంటి అనుమానం లేదని తల్లి మారం పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు.

# రెండో విడత రుణమాఫీ రేపే

**సూర్య, సెంటినరీ కాలనీ**



రెండో విడత రుణమాఫీ మన మండలం లో అర్హులైన రైతులకు లక్ష నుంచి లక్ష 50 వేల వరకు ఉన్న పంట రుణం మాఫీ చేయబడుతుందని కమాన్పూర్ వ్యవసాయాధికారి బండి ప్రమోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం రైతు రుణమాఫీని దశల వారీగా అమలు చేస్తోందని, ఇందులో భాగంగా ఇప్పటికే రూ.లక్ష లోపు ఉన్న రుణాలను మాఫీ చేసిందన్నారు. 30వ తేదీన ముఖ్యమంత్రి హైదరాబాద్‌లోని అసెంబ్లీ ప్రాంగణంలో మంగళవారం మధ్యాహ్నం 12.00 గంటలకు రెండో విడత రుణమాఫీని లాంఛనంగా ప్రారంభించనున్నారని తెలిపారు. రెండో విడత రుణమాఫీ కార్యక్రమం అధికారికంగా ప్రారంభించి.. అదే రోజున అర్హులైన రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు .అదే రోజు మధ్యాహ్నం 12 :30 గంటలకు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మధ్యాహ్నం 01.00 గంటలకు నుంచి లబ్ధి పొందిన రైతులతో పండగ వాతావరణంలో మాఫీ సంబరాలు నిర్వహించబడుతుందని తెలిపారు. కావున ప్రజాప్రతినిధులు, లబ్ధి పొందిన రైతులు, అధికారులు, మీడియా ప్రతినిధులు హాజరు కాగలరని కలెక్టర్ సందేశం పంపించారని తెలిపారు.

# కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెరుగుదలపై శాసనసభలో చర్చించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెరుగుదల, చట్టబద్ధ హక్కులు అమలు గూర్చి కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు శాసనసభలో చర్చించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థలో సుమారు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనులు చేస్తున్నారని, వారికి కోల్ ఇండియా వేతనాలు కానీ, చట్టబద్ధ హక్కులు కానీ నేటికీ అమలు కావడం లేదని అన్నారు. ఈ అంశాలపై గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి కార్మికులను మోసం చేయడమే కాక సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు లేరని నిండు శాసనసభలో బాధ్యతగల ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడినప్పుడు కోల్బెల్టు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నోరు విప్పలేదన్నారు. దాని ఫలితంగా నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు....ఎన్నికల అనంతరం ప్రభుత్వం ఏర్పడ్డాక సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచుతామని కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు మంత్రులు ప్రత్యేకంగా కాంట్రాక్టు కార్మికులకు కలిసినప్పుడు హామీలు ఇచ్చారని అన్నారు. కాబట్టి ఎమ్మెల్యేలు, మంత్రులు ఇప్పటికైనా ఈ శాసనసభ వేదికగా ఈ కార్మికుల సమస్యలను మాట్లాడి పరిష్కరించి కార్మికులకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు.

# డ్రంక్ డ్రైవ్ తరహాలోనే గంజాయి కిట్లతో పట్టేస్తాం

**- సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి**
**- గంజాయి 105 గ్రా.లు,రెండు మొబైల్లు స్వాదినం**
**- గంజాయి కేసులో ఇరువురి నిందుతుల అరెస్ట్, రిమాండ్**

**సూర్య, ఇల్లంతకుంట**

డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలోనే ప్రత్యేక గంజాయి కిట్ల తో సేవించిన, విక్రయించే వారిని పట్టేస్థామని రూరల్ సిఐ మొగిలి పేర్కొన్నారు. గంజాయి కేసులో మండలంలోని పొత్తురు గ్రామానికి చెందిన గుంటి శివకుమార్ 20,కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండల బుర్ర ప్రణయ్ 21 అనే యువకుల పై కేసు నమోదు చేసి సోమవారం అరెస్టు,రిమాండ్ కు తరలించినట్లు ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్లో ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్ తో కలిసి సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి వెల్లడించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ మండలంలోని పొత్తూరు గ్రామానికి చెందిన శివ కుమార్ అనే వ్యక్తి పొత్తూరు గ్రామంలోని బేకరీ లో నిర్వహిస్తున్నడని, శివ కుమార్ గత కొద్ది రోజులుగా సిగరెట్లు త్రాగడానికి అలవాటు ఉండగా మెల్లిమెల్లిగా అందులో గంజాయి సిగరెట్లు తాగడం అలవాటు కాకా,బేకరిలో కేకులు తీసుకరవడానికి గన్నేరువరం వెళ్ళినప్పుడు అక్కడ బుర్ర ప్రణయ్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి,ఇరువురు కలసి అపుడపుడు కరీంనగర్ లో గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయి కొనుక్కొని వచ్చి సిగరెట్ లలో పెట్టుకొని తాగేవాళ్ళని,శివ కుమార్ కి బేకరీ ద్వారా వచ్చే డబ్బులు జల్సాలకు సరిపడక గంజాయి తీసుకవచ్చి ఎక్కువ ధరకు అలవాటు ఉన్న వాళ్లకు అమ్మలని అనుకోని ఇదే విషయాన్ని ప్రణయ్ కి చెప్పగా ఇరువురు వంతడుపుల రోడ్ లో గల బతుకమ్మ తెప్ప వద్దకు అమ్మదానికి రాగ నమ్మదగిన సమాచారం మేరకు వారిని పట్టుకొని అదుపులోకి తీసుకుని వారి వద్ద 105 గ్రాముల గంజాయి, రెండు మొబైల్లు స్వాధీనం చేసుకొని రిమాండ్ తరలించినట్లు తెలిపారు.



## మాదిగ ఐక్య కార్యాచరణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా లింగంపల్లి మధుకర్

**సూర్య, సిరిసిల్ల టౌన్**



తెలంగాణ మాదిగ ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా సిరిసిల్ల పట్టణ పరిధిలోని పెద్దబోనాలకు చెందిన లింగంపల్లి మధూకర్ ను హైదరాబాదులో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్,మాదిగ జేఏసి వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి ప్రకటించారు.గత ఇరవై సంవత్సరాల కాలంలో లింగంపల్లి మధూకర్ తెలంగాణ రాష్ట్ర విద్యార్థి నాయకునిగా,రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కారునిగా,బహుజన రాజకీయ పోరాటాల్లో భాగస్వామిగా ఉన్న మధూకర్ భవిష్యత్తులో మాదిగ జేఎసిలో క్రియాశీలకంగా ఉండాలని డాక్టర్ పిడమర్తి రవి కోరాగా తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజాస్వామ్య బద్ధంగా, హక్కుల సాధనకై పోరాటంలో భాగస్వామ్యం చేసినందుకు డాక్టర్ పిడమర్తి రవికి మధూకర్ ధన్యవాదాలు తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న కార్యదర్శికి ఘనంగా సన్మానం

**సూర్య, బోయినపల్లి**



బోయినపల్లి మండలం వెంకట్రావు పల్లి గ్రామ ఎంచాయతీ కార్యదర్శి షబానా సుల్తానీయ బదిలీ పై రామన్నపేటకు వెళుతున్న సందర్భంగా ఘనంగా సన్మానించరు. మాజీ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి ఐదు సంవత్సరాలు సేవలు అందించిన కార్యదర్శి కి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూరుగుల నందయ్య,మాజీ ఉప సర్పంచ్ మల్లయ్య,మాజీ వార్డు సభ్యులు పాలోజు రాజేంద్ర ప్రసాద్, నల్లాల పద్మ, భూర్గూల రాధ,సవనపెల్లి భాగ్యలక్ష్మి, సంధ్య,కవిత,అహల్య, భాగ్యలక్ష్మి, వరలక్ష్మి, అనిత,రామరాజు, లక్ష్మి,నల్లాల మల్లయ్య,బాలరాజు, వెంకటి,రమేష్, మహేందర్, శ్రీకాంత్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నారాయణ రెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం

**సూర్య, సిరిసిల్ల టౌన్**



ప్రముఖ కవి రచయిత,జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి.నారాయణ రెడ్డి జయంతి ఉత్సవాలను జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.భారత రాష్ట్ర సమితి తెలంగాణ భవనంలో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సినారె చిత్ర పటానికి పలువురు నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్య క్షులు తోట ఆగయ్య, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్,సిరిసిల్ల శాఖ అధ్య క్షులు జిందం చక్రపాణి,తంగళ్ళపల్లి శాఖ అధ్యక్షులు గజబింకార్ రాజన్న, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, కోనరావుపేట సింగిల్ విండో చైర్మన్ బండ నరసయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు న్యాలకొండ రాఘవ రెడ్డి,జిల్లా కార్మిక విభాగం అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్చం,ద్రయ్య గౌడ్,పోరండ్ల రమేష్, సిరిగిరి మురళి,సాయిద్ తదితరులు ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని వక్తలు పిలుపునిచ్చారు.

### వ్యాపార, వాణిజ్య సంస్థల్లో

## ప్రజా భద్రత చర్యలు తప్పనిసరి

**-100 మంది కన్నా ఎక్కువ జనసంచారం ఉండే సంస్థల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి**
**-వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి**

**సూర్య, వేములవాడ**



వ్యాపార, వాణిజ్య సంస్థల్లో ప్రజా భద్రత చర్యలు తప్పనిసరి అని, తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ ఎన్ఫోర్సుమెంట్ యాక్టులో భాగంగా 100 మంది కన్నా ఎక్కువ జనసంచారం ఉండే సంస్థల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి ఏర్పాటు చేసుకోవాలనివేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ ఎన్ఫోర్స్మెంట్ యాక్ట్-2013 ప్రకారం వేములవాడ మున్సిపల్ పరిధిలో 100 మంది కన్నా ఎక్కువ జనసంచారం ఉండే వ్యాపార, వాణిజ్య సంస్థల్లో(కమర్షియల్ భవనాలు, షాపింగ్ మాల్స్,ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్,మొదలగు) సంస్థల్లో వద్ద సీసీ కెమెరాలు తప్పని సారిగా అమర్చుకోవాలన్నారు. సీసీ కెమెరాల యొక్క డేటా 30 రోజుల వరకు భద్రపరిచే విధంగా పరికరాలు అమర్చుకోవాలని, భద్రపరిచిన డేటాను నేరాల నియంత్రణలో భాగంగా అవసరమున్న సందర్భల్లో సంబంధించిన అధికారులకు అందజేయాలన్నారు.ప్రతి ఆరు నెలలకోకసరి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు తనిఖీలు నిర్వహించడం జరుగుతుదని,తనిఖీల సమయంలో సీసీ కెమెరాలు లేకున్నా, ఉన్న సీసీ కెమెరాలు పని చేయకున్న సంబంధిత యజమాని పై తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ ఎంపెర్స్మెంట్ యాక్ట్ ప్రకారం15,000 రూపాయల జరిమాన విధించడంతో పాటు అవసరమైతే అట్టి వ్యాపార, వాణిజ్య సముదాయాలకు సంబంధించిన లైసెన్స్ లను రద్దుకు సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు.

## అనుమతులు లేకుండా డీజేలు నడిపించవద్దు

**-వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్ హెచ్చరిక**

**సూర్య, వేములవాడ**



రానున్న గణేష్ ఉత్సవాలతో పాటు ఇతర పండగల సందర్భంగా విచ్చల విడగా డీజేలు పెట్టి, ప్రజలకు ఇబ్బందులు కలిగించకూడదని డీజే నిర్వాహకులను వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అదేశాల మేరకు సోమవారం పట్టణానికి చెందిన డీజే నిర్వాహకులతో పట్టణ పోలీస్ స్టేషన్లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శబ్దకాలుష్య విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని, విపరీతంగా ధ్వనులు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలనే ప్రభుత్వ సూచనలతో వేములవాడ పట్టణ పరిధిలో డీజే బాక్సుల వాడకంపై నిషేధం విధించడం జరుగుతుందని అన్నారు. ఎవరికైనా అత్యవసర సమయాల్లో డీజే లు తప్పనిసరిగా వాడాల్సిన పరిస్థితి ఉంటే అలాంటి వారు పోలీసు శాఖ వారి ముందస్తు అనుమతులు తీసుకొని, తక్కువ శబ్దం కలిగించే విధంగా బాక్స్ లు ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. పోలీస్ శాఖ వారి ఆదేశాలను కాదని ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా డీజేలను వాడితే అలాంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నేడు రెండో విడుత రుణమాఫీ

**-మాఫీ కానున్న రూ.1.50 లక్షలు**
**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ రెండవ విడుత నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 30వ తేదీన ( మంగళవారం) ఉదయం 11 గంటలకు విడుదల చేయనుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధుల, రైతుల, అధికారుల సమక్షంలో రెండో విడుత రుణమాఫీ రూ. 1.50 లక్షల కార్యక్రమం నిర్వహించనున్నామని పేర్కొన్నారు.ఈ రుణమాఫీ కార్యక్రమంలో జిల్లాలోని రైతులు, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు వ్యవసాయ శాఖ సిబ్బంది, సహకార శాఖ సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రుణమాఫీ లబ్ధిదారులైన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.

### మాజీ మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రం

## అందజేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా సర్పంచులు

**సూర్య, తంగళ్లపల్లి**



కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించేలా తమ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీమంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ ను జిల్లా సర్పంచులమాజీ ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు ఆధ్వర్యంలో అసెంబ్లీ లో కలిసి వినతి పత్రం అందజేసిన రాజన్నసిరిసిల్ల సర్పంచులు.

## శ్రీవాణీ పబ్లిక్ స్కూల్‌లో తెలంగాణ బోనాల పండుగ

**సూర్య, ముస్తాబాద్**



పోతుగల్ శ్రీ వాణీ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యములో తెలంగాణ బోనాల పండుగ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, పోతురాజుల విన్యాసాలు,బోనాల పండుగ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో శ్రీవాణి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ పెద్ది గారి శ్రీనివాస్,పాఠశాల ఉపాధ్యాయులు,తోట ధర్మేందర్, గోధ శ్రీనివాస్,కొండ బానుచందర్,గ్రామ యువకులు పాల్గొన్నారు.

### నూకల మర్రి ఎన్కౌంటర్‌లో

## మరణించిన అశోక్ తల్లికి పరామర్శ

**సూర్య, వేములవాడ**



గత 24 సంత్సరాల క్రితం వేములవాడ పరిధిలోని నూకలమర్రి గ్రామంలో జరిగిన ఎన్కౌంటర్ జనశక్తి దళ కమండర్ ఈసంపల్లి అశోక్ అలియాస్ అశోక్ అమ్మను రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్లపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలోవారి స్వగృహంలో వేములవాడ బీఎస్పీ నియోజవర్గ అధ్యక్షుడు గసికంటి అరుణ్, నీలి ఇండియా ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ కాదాసు మహేందర్ లు సోమవారం కలిశారు. వారు మాట్లాడుతూ ఆ తల్లి మాటలు వింటే చాలా బాధగా అనిపించిందని, చావుకు దగ్గర ఉన్నానని, ఉండడానికి ఇల్లు కూడా సరిగా లేదని, చూసుకునేవారు ఎవ్వరు లేరని చెప్పిన మాటలను కలచి వేశాయన్నారు. నూకల మర్రి ఎన్కౌంటర్ లో చనిపోయిన కొడుకును తలుచుకుంటూ ఆ తల్లి బోరున విలపించిందన్నారు.అణగారిన ప్రజల కోసం ఉద్యమం చేసి అమరుడయ్యాడని తెలిపిందని, ఈ బాధ మరే తల్లిదండ్రులకు రావద్దని కోరుకుంటున్నానని తెలిపిందని తెలిపారు. ఆ తల్లిని ప్రభుత్వం ఆదుకోవాలని, అలాగే మేము కూడ అండగా ఉంటామని భోరోసానివ్వడం జరిగింది.

## పోచమ్మ దేవాలయానికి విరాళం

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణం శాంతినగర్ లోని తుంగపాటి పోచమ్మ దేవాలయ అభివృద్ధికి శ్రీనగర్ కాలనీ అభివృద్ధి కమిటీ వారు 33వేల రూపాయల విరాళాన్ని పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు.దేవాలయ అభివృద్ధికి సహకరించిన శ్రీనగర్ కాలనీవాసులకు వార్డు కౌన్సిలర్ రాపల్లి దిగంబర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ కమిటీ సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మంచం పట్టిన.. గంగారం.

## - విష జ్వరాల విజృంభన. - పారిశుద్ధ్య లోపమే కారణమా..? - అధికారులపై ప్రజల ఆగ్రహం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్ 01.**
మండలంలోని గంగారం గ్రామంలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి గత పది రోజుల నుండి గ్రామంలో విష జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరి గ్రామ పరిధిలోని గుడ్ల పల్లెలో ప్రతి ఇంటిలో విష జ్వరాలతో మంచం పట్టిన వారే దర్శనం ఇస్తున్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం లోపించడం వల్లనే జ్వరాలు వస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామంలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందంటున్నారు. అధికారులు ప్రజా పాలనపై దృష్టి పెట్టకపోవడంతో గ్రామంలో పారిశుద్ధ్యం లోపించి ప్రజలు విష జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటున్నారు. జ్వరంతో బాధపడుతూ మంచానికే పరిమితం అవుతున్నారు కొందరు ఇంటివద్దె చికిత్స తీసుకుంటున్నారు. తీవ్ర జ్వరం తాళలేక ఇంటివద్దె గ్లూకోజ్ ఎక్కించుకుంటున్నట్లు వాపోతున్నారు. గ్రామంలోని పలువురు ఇళ్లల్లో




జ్వరాలతో బాధపడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఇంచుమించు ప్రతి ఇంట్లో జ్వర పీడితులు మంచం పడుతుండడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో సుంకరి మల్లయ్య, జంగిలి సరోజన,గోనె పోషమల్లు, చల్ల స్వరూప ల తో పాటు పలువురు విష జ్వరాలతో మంచం పట్టినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. గత పది రోజుల నుండి జ్వరాల బారిన పడుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

### పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం.

గ్రామపంచాయతీ పాలకవర్గం సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలన విధించిన విషయం తెలిసిందే సర్పంచ్ ,వార్డు సభ్యులు లేకపోవడంతో గ్రామంలో వాడవాడలా పారిశుద్ధ్యం లోపించింది. పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. చెత్తాచెదారం ఎక్కడికక్కడే పేరుకుపోవడం మంచినీటి సరఫరా అస్తవ్యస్తంగా మారడం వల్లనే ప్రజలు అనారోగ్యాల బారిన పాలవుతున్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు. ఒకపక్క ప్రభుత్వం ప్రజా సంక్షేమం పరిశుభ్రతపై దృష్టి సారించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇక్కడ మాత్రం అదేమి పట్టించుకోకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి జ్వరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించాలి

**జంగిలి రాజేష్ (గుడ్ల పల్లె)**



గ్రామంలో అధికారులు తక్షణమే ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి ప్రజలను ఆదుకోవాలి. అధికారులు పట్టించుకోకపోవడం వల్లనే పారిశుధ్య లోపంతో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. గ్రామంలోని వాడవాడలా బ్లీచింగ్ పౌడర్ చల్లి క్లోరినేషన్ నిర్వహించి ప్రజల ప్రాణాలు కాపాడాలి. ఇప్పటికైనా వైద్యాధికారులు స్పందించి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి ప్రజల ప్రాణాలను కాపాడాలి.

### పారిశుద్ధ్య లోపం వల్లే జ్వరాలు

**కూస సతీష్ (ఈద జనసేన జిల్లా అధ్యక్షులు)**



గ్రామంలో అధికారుల నిర్లక్ష్యంతో పారిశుద్ధ్యం లోపించి ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారు. ప్రభుత్వం ఒకపక్క ప్రజా సంక్షేమం పరిశుభ్రత అంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్న ఇక్కడ మాత్రం అధికారులు పట్టించుకోవడం లేదు. గ్రామంలో ఏ ఒక్క ఇంటిని వదలకుండా విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. గ్రామంలోని వాడవాడలా ఫాగింగ్ చేయాలి. ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించాలి.

# దొంగిలించిన ఫోన్ల రికవరీలో మొదటి స్థానంలో రాజన్న సిరిసిల్ల జిల్లా

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - ఒకే రోజు 78 మంది బాధితులకు రికవరీ చేసిన ఫోన్లు అప్పగింత

## - ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపిన బాధితులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**
దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను రికవరీ చేసి, బాధితులకు అప్పగించడంలో రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ మొదటి స్థానంలో ఉందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో రికవరీ చేసిన 78 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కమిషనరేట్ల పరిధి కాకుండా, జిల్లాల స్థాయిలో దొంగిలించబడిన మొబైల్ ఫోన్ ల రికవరీలో 84% రికవరీతో జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. మొబైల్ ఫోన్లు దొంగిలించబడినా ఎక్కడైనా పడిపోయినా బాధితులు వెంటనే పోలీస్ స్టేషన్లో గాని, సి ఈ ఐ ఆర్ వెబ్ సైట్ లో కానీ ఫిర్యాదు చేయాలని ఆయన వెల్లడించారు. సి ఈ ఐ ఆర్ వెబ్సైటును కేంద్ర ప్రభుత్వం ప్రారంభించినప్పటి నుండి మొబైల్ ఫోన్ల రికవరీ సులభతరమైందని ఆయన అన్నారు. గత సంవత్సరం ఏప్రిల్ 20వ తేదీ నుండి ఇప్పటివరకు జిల్లాలో 1200 మంది తమ మొబైల్ ఫోన్లు పోయినట్లు ఫిర్యాదు చేయగా, 1019 ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని ఎస్పీ తెలిపారు. మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సి ఈ ఐ ఆర్ వెబ్సైట్లో లాగిన్ అయి ఫిర్యాదు చేస్తే మొబైల్ ఫోన్ ను కనిపెట్టడం సులభం అవుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. మీ బంధువులలో, మీ గ్రామాలలో, మీ స్నేహితులలో ఎవరిదైనా ఫోన్ దొంగతనం జరిగినా, ఎక్కడైనా పడిపోయినా, వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలి అనే విషయం పై వారందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా జిల్లాలో పోయిన మొబైల్ ఫోన్స్ 84% రికవరీ చేసి బాధితులకు అప్పగించడం లో కృషి చేసిన ఐ.టి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్ ,కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ లను ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అభినందించి రివార్డు లను అందజేశారు.పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి పోయిన తమ ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు జిల్లా ఎస్పీకి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



### -సీఈఐఆర్ లో ఎలా నమోదు చేసుకోవాలి

కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ఈ సీఈఐఆర్ అనే పోర్టల్ సెల్ఫోన్ పోయినా, దొంగతనానికి గురైనా వెతికి పట్టుకునేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. సెల్ఫోన్ పోయిన వ్యక్తి ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్ లో ముందుగా ఫిర్యాదు చేయాలి. లేదా మీసేవ కేంద్రానికి వెళ్లి www.ceir.gov.in అనే వెబ్సైట్లో లాగిన్ కావాలి. అందులో రిక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/ స్టోలెన్ అనే లింకై క్లిక్ చేసి, మొబైల్ నెంబర్, సెల్ఫోన్ ఐఎంఈఐ నెంబర్, కంపెనీ పేరు, మోడల్, కొన్న బిల్లు అప్లోడ్ చేయాలి. దీంతో పాటు ఏరోజు, ఎక్కడ పోయింది. రాష్ట్రం, జిల్లా, పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసిన వివరాలు నమోదు చేయాలి. చివరిగా వినియోగదారుడి పేరు, చిరునామా, గుర్తింపు కార్డు, ఈమెయిల్ ఐడీ, ఓటీపీ కోసం మరో సెల్ఫోన్ నెంబర్ ఇవ్వాలి.ఇదంతా పూర్తయిన తరువాత ఒక ఐడీ నెంబర్ వస్తుంది. తద్వారా సంబంధిత ఐడీ ఫోన్ స్టేటస్ తెలుసుకోవచ్చు.




# పేదవాడి గదులకు మోక్షం ఎప్పుడు...!?

## - పంపిణీ జరగక పాడవుతున్న ఇండ్లు

**సూర్య, హుజూరాబాద్**



సొంతింటి కలను నిజం చేయడానికి అప్పటి కేసిఆర్ ప్రభుత్వం రెండు పడక గదుల ఇండ్లను నిర్మించి ఏళ్లు గడుస్తున్నా వాటిని పంపిణీ చేయడంలో మాత్రం అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. నిర్మాణం జరిగి ఎనిమిది ఏళ్లయినా వాటి పంపిణీ కోసం హుజురాబాద్ లోని అర్హులైన నిరుపేదలు ఆశగా, ఆత్రంగా ఎదురుచూస్తున్నారు. హుజురాబాద్ పట్టణంలోని ఇల్లు లేని నిరుపేద ప్రజల కోసం అప్పటి ప్రభుత్వం 2014 లో 500 రెండు పడక గదుల ఇండ్లు మంజూరు చేసింది. హుజురాబాద్ పట్టణ శివారులోని రెండో వార్డులో గల గణేష్ నగర్ లో 500 ఇండ్లను అధికారులు బహుళ అంతస్తుల రూపంలో నిర్మించారు. 2014లో ప్రారంభమైన ఇండ్ల నిర్మాణం 2017లో పూర్తయింది. తర్వాత 2019లో మరొక 270 ఇండ్లకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వగా అవి కూడా గణేష్ నగర్ కు దగ్గరలో నిర్మించారు. రెండు చోట్ల రెండు పడక గదుల నిర్మాణాలు పూర్తయి సిద్ధంగా ఉన్నప్పటికీ వాటిని అర్హులైన నిరుపేదలకు పంచడంలో మాత్రం అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. 2021 ఉప ఎన్నికల సందర్భంగా వీటిని పంచడానికి ప్రజల వద్ద నుండి దరఖాస్తులు తీసుకొని డ్రా పద్ధతి ద్వారా పేదలకు కేటాయిస్తామని చెప్పారు. ప్రజలు ఆశగా దరఖాస్తులు చేసుకున్నప్పటికీ నేటికీ వాటిని పంపిణీ చేయడంలో అధికారులు మరిచి పోయారు. గణేష్ నగర్ లో మొదటిసారి నిర్మించిన రెండు పడక గదుల ఇండ్లు ఎవరికి కేటాయించకపోవడంతో తలుపులు, కిటికీలు విరిగి పోయాయి. గోడలు పగుళ్లు భారీగా దర్శనమిస్తున్నాయి. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారాయి. కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఇతర సామాగ్రులను ఎత్తుకొని పోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అర్హులైన పేదలకు రెండు పడక గదుల ఇండ్లను కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు. హుజురాబాద్ పట్టణంతో పాటు మండలంలో పలు గ్రామాలకు కేటాయించిన 452 ఇండ్లు పనులు ప్రారంభం కాలేదు.

# కేజీ -పీజీ నిర్వహణపై నిర్లక్ష్యం...!

**సూర్య గంభీరావుపేట**




గంభీరావుపేట మండల కేంద్రంలో పట్టాతో వచ్చి పలకతో పోయే విధంగా అధునాతన హంగులతో తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా కేజీ టు పీజీ క్యాంపస్ ను ఏర్పాటు చేశా రు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం సకల వసతులు నెలకొల్పారు. విద్యాసంస్థల బోర్డు లపై కొన్ని పేర్లు చాలా రోజుల క్రితం తొలగి పోయాయి. కేజీ టూ పీజీ ప్రాంగణ ఆవంణలో కొన్నిచోట్ల గడ్డి పిచ్చి మొక్కలు పెరిగాయి.ఇప్పటికైనా నిర్వహణపై నిర్లక్ష్యం వీడి ఉన్నతాధికారులు స్పందించి కేజీ టు పీజీ క్యాంపస్ లో అన్నిసౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# బస్సుల సమస్యపై మంత్రికి విన్నవించిన ప్రణవ్

## - త్వరలో డిపోకు బస్సులు రాక

**సూర్య, హుజురాబాద్.**



హుజురాబాద్ ఆర్టీసీ బస్సు డిపో లోని బస్సుల పెంపు గురించి సూర్య వార్త ప్రచురితం కాగా స్పందించిన రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్. హుజురాబాద్ ఆర్టీసీ బస్సు డిపో లో తక్కువగా ఉన్న బస్సుల సంఖ్య పై సూర్య దినపత్రికలో మంత్రిగారు హుజురాబాద్ డిపోకు బస్సులు పెంచరా..!?. అన్న శీర్షికతో వార్త ప్రచురితం కాగా హుజురాబాద్ బస్సు డిపో పరిస్థితి పై హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకొని వెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి ఆగస్టు నెలలో హుజురాబాద్ డిపోకు అదనంగా బస్సులను కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు ప్రణవ్ బాబు తెలిపారు. ప్రజల సమస్యల ను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ప్రణవ బాబుకు, సూర్య దినపత్రికకు ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య ఎఫెక్ట్

# నేతన్నలను అవమనించిన రేవంత్ రెడ్డి-నిరసనగా నేడు కలెక్టరేట్ ముట్టడి

**సూర్య సిరిసిల్ల టౌన్**



బతుకమ్మ చీరలను సిరిసిల్లలో ఉత్పత్తి చేయలేదని.మొత్తం సూరత్ నుంచి తీసుకువచ్చారని అసెంబ్లీలో నేతన్నలను అవమానపరిచే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడటాన్ని ఖండిస్తూ మంగళవారం రోజున కలెక్టరేట్ ముందు ధర్నా,ముట్టడి చేపడుతున్నట్లు వస్త్ర పరిశ్రమ జేఏసీ నాయకులు తెలిపారు.వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభాన్ని నివారించి,కార్మికులకు ఉపాధితో పాటు కరెంటు సమస్య పరిష్కరించాలని ప్రభుత్వ ఆర్డర్ లు గతంలో మాదిరిగా ఇవ్వాలని సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద నేతన్నలు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 8వ రోజుకు చేరుకున్నాయి.ఈ దీక్షలో గడ్డం ప్రభాకర్,సామల భాను,ఆడెపు వివేక్,గాజుల సాయి కృష్ణ,చిలుక అనిల్ కుమార్,భరత్, వెంకట సాయి,వేముల ప్రవీణ్ లు కూర్చున్నారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ముశం రమేష్ మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో కూరుకపోయి ఎడు మాసాల నుండి వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన వాళ్లందరికీ ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు పాల్పడతుంటే ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా, కార్మికులకు ఉపాధి కల్పించకుండా రాజకీయ కక్ష సాధింపులకు నేతన్నలను బలి చేస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వం అనుసరించిన విధానాల ఫలితంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మొత్తం ప్రభుత్వం పైన ఆధారపడవలసిన పరిస్థితి వచ్చిందని గత ఐదు సంవత్సరాల నుండి ప్రభుత్వంపై ఆధారపడే వస్త్ర పరిశ్రమ నడుస్తుందని ప్రభుత్వం మారిన వెంటనే గత ప్రభుత్వం కొనసాగించిన పథకాలన్నీ బందు చేసి కార్మికుల ఉపాధి దెబ్బతీయడం ఎంత వరకు సమంజసమన్నారు.బతుకమ్మ చీరలపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి మొత్తం బతుకమ్మ చీరలు సిరిసిల్లలో ఉత్పత్తి జరగనట్లు సూరత్ నుండి తీసుకొచ్చి తెలంగాణలో పంచినట్టు మాట్లాడడం సరైనది కాదని సిరిసిల్లలో బతుకమ్మ చీరలు ఉత్పత్తి జరిగిందా లేదా ప్రభుత్వానికి తెలియదా,బతుకమ్మ చీరలలో అవినీతి జరిగితే ఎంక్వయిరీ చేసి అవినీతి చేసిన వారిపై చర్యలు తీసుకోలే తప్ప ఉత్పత్తి చేసినటువంటి నేతన్నల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి 30 వేల కుటుంబాల జీవితాలను ఆగం చేయకుండా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరించి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి నేతన్నలను అవమానపరిచే విధంగా మాట్లాడడానికి నిరసిసిస్తూ రేపు కలెక్టర్ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా,ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి పవర్లుమ్ కార్మికులు,అనుబంధ రంగాల కార్మికులు,ఆసాము లు,యజమానులు,వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల వారందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో అ%శీ%కారపు రవి,బండారి అశోక్,ఏనుగుల ఎల్లయ్య, మండల బాలరాజు,కట్టెకుల లక్ష్మీనారాయణ, కళ్యాడపు సుభాష్,రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## రచయితల ఆధ్వర్యంలో సినారె జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్ 04**

రాజన్న సిరిసిల్ల జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సినారె జయంతి వేడుకలు జరిగాయి.మన ప్రాంతం ముద్దుబిడ్డ సినారేకు జ్ఞానపీఠ అవార్డు రావడం అభినందనీయమని పలువురు హర్షం వ్యక్తం చేశారు.సిరిసిల్ల గాంధీ చౌక్ వద్ద జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి జయంతిని నిర్వహించారు. ఆయన ఫోటోకు పూలాలంకరణ చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఎలగొండ రవి మాట్లాడుతూ సినారె సాహితీ రచనలు ఎందరినో కదిలించాయనీ,ఆయన పేరున అవార్డులు అందిస్తున్నారనీ,మారసం సంచిక తీసుకొచ్చిందనీ, ఎం.పిగా సినారె కళా మందిరాలు సిరిసిల్ల, వేములవాడలో నిర్మించారనీ,కవులు సాహితీ సమావేశాలు జరుపుకోవడానికి అధికారులు భవనం కెటాయించాలనీ, గ్రంథాలయంలో ఫోటో పెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు.డా.సి.నారాయణరెడ్డి మారుమూల ప్రాంతమైన హనుమాజిపేట గ్రామంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగారనీ తెలుగుభాషకు, సాహిత్యానికి ఎనలేని పేరు ప్రతిష్టలు తెచ్చారనీ రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందినవారు కావడం మనందరికీ గర్వకారణం అని దాశరథి కృష్ణమాచార్య పురస్కార గ్రహీత జూకంటి జగన్నాథం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డా.వాసరవేణి పరశురాం,సలహాదారు లు డా.జనపాల శంకరయ్య,ఉపాధ్యక్షులు వెంగల లక్ష్మణ్,బూర దేవానందం,కోశాధికారి ఆడెపు లక్ష్మణ్,చిటికెన కిరణ్ కుమార్,యువకవులు అంకారపు రవి,గుండెల్లి వంశీ,దూడం గణేష్, గూడూరి బాలరాజు,కామారపు శ్రీనివాస్,వేముల మార్కండేయులు,దొంత దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మారుతి సాగర్ జన్మదిన వేడుకలు

**సూర్య,వేములవాడ**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీనియర్ పాత్రికేయులు, తెలంగాణ ఉద్యమకారుడు మారుతి సాగర్ జన్మదిన వేడుకలను వేములవాడ ప్రెస్ క్లబ్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య,సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మారుతి సాగర్ మరిన్ని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని, ఆయురారోగ్యాలతో వీరాజిల్లుతూ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసం పోరాటం చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గం, సభ్యులు పాల్గొన్నారు.



## డబుల్' ఇండ్లల్లోకి ప్రవేశం ఎప్పుడు?

**సూర్య కరీంనగర్ టౌన్**

చింతకుంట, ఆరెపల్లి, కమానపూర్, బహుపేట,ఎలాగందుల డబుల్ బెడ్రూం ఇండ్ల తాళాలు వేసినవి పగులగొట్టి వేరే వాళ్ళు అక్రమంగా ప్రవేశించారు.కొన్ని ఇండ్ల కిటికీ దొంగిలించారు,ఈ ఇండ్లు పేదవారికి ఎప్పుడు కేటాహిస్తారని బీద ప్రజలు కళ్ళలో వాత్తులు వేసుకొని తమకు ఇండ్లు కేటాయించాలి అని ఎదిరి చూస్తున్నారని సింగు లక్ష్మీనారాయణ అన్నారు. ఇండ్లు నిర్మించి ఐదేండ్లు అవుతున్నా లబ్ధిదారులకు ఎందుకు ఇవ్వడం లేదని అనోటా ఈ నోటా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకిఏడు నెలలు గడిచినా ఇప్పటివరకు ఇండ్లు పంపిణీ చేయడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం పరుస్తున్నారు. తెలంగాణ రాష్టం లో నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడి. ఇప్పటికై డబుల్ బెడ్ ఇండ్లు కేటాయించాలని ప్రజలకు ఇండ్ల ప్రవేశం కల్పించాలని కోరుతున్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీ ఉజ్జయినీ మహంకాళి బోనాల జాతర మహోత్సవాలు

**సూర్య,వేములవాడ:**



అశాడ మాసం పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల జాతర మహొత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చివరి రోజు సోమవారం మహంకాళీ అమ్మవారికి పుష్పాభిషేకం చేసి ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం అమ్మవారికి మంగళహారతి సమర్పించి జాతర మహొత్సవాలను ఘనంగా ముగింపజేశారు. బోనాల జాతరలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఛైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక శ్రద్ధ వహించారు.ఉత్సవాలలో భాగంగా విజయవాడకు చెందిన ప్రభ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన వైవిధ్యమైన వేషధా రణలు ,సాంస్కృతిక కార్యక్రమాలు పట్టణ ప్రజలను విశేషంగా ఆక ట్టుకున్నాయి. ఓముఖ్యంగా గొర్రె పొట్టేళ్ళు,తొట్టెండ్లు,పలహార బండ్లు, పోత రాజుల విన్యాసాలు,నృత్యాలతో డప్పు వాయిద్యాల మధ్య ఉజ్జయిని మహం కాళీ అమ్మవారు పట్టణ పురవిధుల గుండా ఊరేగింపుతో వెళ్లి భక్తులకు దర్శనమిచ్చారు.మూడు రోజుల పాటు కన్నుల పండువగా నిర్వహిం చిన అమ్మవారి బోనాల జాతర మహొత్సవాలలో ప్రభుత్వ విప్,స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,బిజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ,మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు ఏనుగు మనోహర్ రెడ్డిలతో పాటు స్థానిక కౌన్సిలర్లు, నియోజ కవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి బోనాల ఉత్స వాలను తిలకించడానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడంతో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పట్టణ పోలీసులు బందో బస్తును ఏర్పాటు చేశారు. అమ్మవారి ఆశీర్వాదంతో తెలంగాణ ప్రజలందరూ సుభి క్షంగా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పాము కుట్టిన విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలి

**సూర్య- కోరుట్ల**

పెద్దాపూర్ గురుకుల పాఠశాల లో ఎనిమిదవ తరగతి చదువుతున్న గన ఆదిత్య అనుమాస్పద స్థితిలో ఇటీవల మరణించగ అదే రూమ్ ఉంటున్న హర్ష వర్ధన్ గణేష్ లకు పాము కుట్టడం జరిగింది పాము కుట్టిన విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్ల కన్వీనర్ మాడవీని రంజిత్ కుమార్ అన్నారు. సోమవారం పెద్దాపూర్ గురుకుల పాఠశాల ముందు ఏబీవీపీ నాయకులతో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో జరిగిన ఘటనపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని అలాగే మరణించిన విద్యార్థి కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా తో పాటు వారి కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. గురుకుల పాఠశాలజైలు కన్నా హీనంగా ఉన్నదని కనీస మౌలిక వసతులు లేవని అన్నారు. పాఠశాల పూర్తిగా శిథిలావస్థలో ఉన్నదన్నారు. అలాగేగురుకులాలలో విద్యార్థులకు రక్షణ కరువైందన్నారు. విద్యార్థులు ఒకే గదిలో చదువు కుని అదే గదిలో పడుకునే దుస్థితి నెలకున్నదని శిథిల వ్యవస్థలో ఉన్నటువంటి SC,ST,BC Minority గురుకుల రెసిడెన్సీ హాస్టల్లో ను నూతన భవనలు ఏర్పాటు చేయాలన్నారు.పాఠశాలలోస్వీపర్స్ లేక విద్యార్థులు స్వీపర్స్ గా పని చేస్తున్నారనీ, మరుగుదొడ్లు శుభ్రం లేక రోగాల బారిన పడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రోజు ఏదో ఒక జిల్లాలో ఆహారం బాగా లేక విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్నారు అంటే సమస్యలు ఎంత తీవ్రతరం ఉందొ అర్థం అవుతుంది అన్నారు. వెంటనే ప్రభుత్వం గురుకుల పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థులను ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో, రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబెర్ రాపాక సాయికుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్ మదవేణి సునీల్, మారుతీ, మహాదేవ్, జస్వంత్, అక్షయ్, పవన్, అభి, మణిదీప్, విగ్నేష్, కిరణ్, నితీష్, రాకేష్, మనిష్, నిఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల మిగిలిన సమస్యలను తీర్చండి

**- టిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేష్**

**సూర్య జగిత్యాల**



గత పది సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న బదిలీ, పదోన్నతులు తో పాటు 10456 పండిత, పి ఈ టి అప్గ్రేడేషన్ సమర్థవంతంగా పూర్తి చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని టిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక గ్రావిటీ పాఠశాలలో ఏర్పాటుచేసిన అత్యవసర జిల్లా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన చిన్న సమస్యలు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు బీఈడీ కలిగిన వారి అర్హత కల్పించడం, గత ప్రభుత్వం అసెంబ్లీలో హామీ మేరకు పదివేల పి ఎస్ హెచ్ఎం పోస్టుల మంజూరు, మిగిలిపోయిన పండిత పిఈటి ల పదోన్నతుల సమస్యను పూర్తి చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికీ రిలీవర్ లేని కారణంగా బదిలీ పొంది రిలీవ్ కానీ ఉపాధ్యాయులను రిలీవ్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. 317 జీవో బాధితులకు డిఇఓ పూల్ లో ఉన్న పోస్టుల్లో బదిలీ చేస్తూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయిని విజయానందరావు , జిల్లా బాద్యులు ఓదెల శేఖర్, శ్రావణ్ కుమార్, రమేష్ , అహమదుల్లా ఖాన్, భూమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రజాకార్లను ఎదిరించి గోల్కొండ కోటను కైవసం చేసుకొని గోల్కొండ కోటను ఏలిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 18వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మొక్కు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండ్ర వెంకన్న గౌడ్ కోరారు. అదే విధంగా పాఠ్య పుస్తకాలలో పాపన్న చరిత్రను చేర్చాలని మరియు జనగామ జిల్లాను పాపన్న జిల్లాగా పాపన్న జయంతి రోజున ప్రభుత్వం ప్రకటించాలని,హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని, అదే విదంగా ప్రభుత్వం గీత కార్మికులకు రాష్ట్ర బడ్జెట్ ఐదు వేల కోట్లకు పెంచాలని, ప్రతి గ్రామంలో గీత కార్మికులకు తాటి ఈత వనాలు పెంచుకోవడానికి 5 ఎకరాల భూమి కేటాయించాలని, తాటి చెట్టు పై నుండి పడి మరణించిన గీత కార్మికుని కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, చెట్టు పై నుండి పడి దెబ్బలు తాకి అంగవైకల్యం అయిన గీత కార్మికులకు రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు.



# సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధనకు కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు

**-దరఖాస్తు ను పరిశీలిస్తున్న కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ -త్వరలోనే సింగరేణి పాఠశాలను పరిశీలించనున్న కేంద్ర బృందం**

**-వచ్చే ఏడాది నుంచి ప్రయోగాత్మకంగా ఆర్టీ-2 సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధన ప్రారంభం**

**-చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం వెల్లడి**

సూర్య, సెంటినరీ కాలనీ



సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, పరిసర ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలు గల మరింత నాణ్యమైన విద్యను అందించాలన్న ఉద్దేశంతో సంస్థ చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం ఆదేశంతో సింగరేణి పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి సీబీఎస్ఈ విద్యా బోధనను ప్రవేశపెట్టడానికి యాజమాన్యం ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించింది. తొలుతగా రామగుండం-2 ఏరియాలోని యైటింక్లైన్ కాలనీలో ఉన్న సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధనను ప్రవేశ ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమైంది. ఈ మేరకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధీనంలోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్( సీబీఎస్ఈ)కు దరఖాస్తు సమర్పించింది. ఈ విషయాన్ని చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరామ్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సెకండరీ విద్య విధానం నుంచి సీబీఎస్ఈ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్) విధానంలోకి సింగరేణి పాఠశాలల్లో బోధన జరుపుకోవడానికి తమకు ఎటువంటి అభ్యంతరం లేదని రాష్ట్ర విద్యాశాఖ నుంచి ఒక అనుమతి లేఖను(నో అబ్జెక్షన్ సర్టిఫికెట్) కూడా సింగరేణి సంస్థ పొందింది. ఈ లేఖను జతపరుచుతూ సీబీఎస్ఈ బోర్డుకు గత వారం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు సమర్పించింది. తమ పాఠశాలలో వచ్చే ఏడాది నుంచి సీబీఎస్ఈ బోధనకు అనుమతి ఇవ్వాలని సింగరేణి సంస్థ కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖను కోరింది. ఈ లేఖను స్వీకరించిన కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని సీబీఎస్ఈ ప్రధాన కార్యాలయం నుంచి త్వరలోనే ఒక ఉన్నతస్థాయి బృందం సింగరేణి పాఠశాల పరిశీలనకు రానుంది. ఆ బృందం వారు సింగరేణి పాఠశాలను సందర్శించి అక్కడ ఉన్న తరగతి గదులను, పాఠశాల క్రీడా మైదానం , ప్రయోగశాలలు, ఇతర మౌలిక వసతులు తదితర అన్ని అంశాలను పరిశీలించి తమ శాఖ ఉన్నతాధికారులకు నివేదిస్తారు. ఈ పని రానున్న మూడు నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉంది. అనంతరం కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఇక్కడి వసతులపై సంతృప్తి చెందినట్లయితే ప్రాథమికంగా రామగుండం-2 ఏరియాలోని సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధనను ప్రారంభించేందుకు అనుమతించే అవకాశం ఉంది. ఇదే పాఠశాలలో గత ఏడాది పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విషయం తెలిసిందే. కార్మికుల పిల్లలకు అత్యుత్తమ విద్య కోసం సీబీఎస్ఈ బోధనను సింగరేణి పాఠశాలల్లోని విద్యార్థులకు అందించాలని సంస్థ చైర్మన్ భావించారు. మొదట సెక్టార్-3 పాఠశాలలో సీబీఎస్ఈ బోధన ప్రారంభించాలని, అనంతరం శ్రీరాంపూర్ ఏరియాలోనూ దీన్ని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఈ మేరకు ఇప్పటికే సింగరేణిలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలలను ఆధునికీకరణ ప్రక్రియ ప్రారంభించారు. మౌలిక సదుపాయాలు, కంప్యూటర్లు, ల్యాబ్ తదితర సౌకర్యాల కోసం అవసరమైన అనుమతులు జారీ చేశారు. ఈ మేరకు సింగరేణి విద్యా శాఖ పర్యవేక్షణలో సివిల్ విభాగం ఆధ్వర్యంలో ఆధునికీకరణ పనులు మొదలయ్యాయి. సింగరేణి పాఠశాల్లో సీఈఎస్ఈ బోధనకు చొరవ తీసుకున్న సంస్థ చైర్మన్ కు కార్మికులు ధన్యవాదాలు తెలిపారు.

## పుట్టిన రోజు సందర్భంగా సింగరేణి భవన్ లో మొక్కను నాటిన సీఎండీ ఎన్.బలరామ్

సూర్య, సెంటినరీ కాలనీ



పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో అందరూ ఉత్సాహంగా పాలుపం చుకోవాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ పిలుపునిచ్చారు. సోమవారం తన పుట్టిన రోజును పురస్కరించుకొని సింగరేణి భవన్ లో ఆయన మొక్కను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉద్యోగులు కూడా తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించడాన్ని యజ్ఞంగా స్వీకరించాలని కోరారు.

## బ్రాహ్మణ సంక్షేమానికి బడ్జెట్ కేటాయించిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు

**-బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కోశాధికారి సముద్రాల విజయ సారథి**

సూర్య, సెంటినరీ కాలనీ



బ్రాహ్మణ సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ లో రూ.50 కోట్లు కేటాయించడం సంతోషదాయకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కోశాధికారి విజయసారథి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బ్రాహ్మణుల సంక్షేమం కోసం బడ్జెట్ లో ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని మాజీ కేంద్ర మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాలాచారి ఆధ్వర్యంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కోశాధికారి డాక్టర్ సముద్రాల విజయసారథి, వర్కింగ్ ప్రెసిడెంట్ మోత్కూరి రామేశ్వరరావు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మునిపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రఘునందన్ లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులో తన నివాసంలో కలిసి విన్నవించడంతో బ్రాహ్మణుల సంక్షేమానికి బడ్జెట్లో రూ.50 కోట్ల నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రికి బ్రాహ్మణ సమాజం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పేదల ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ నేత కార్మికులపై ఎందుకి కక్ష సాధింపు

సూర్య సిరిసిల్ల టౌన్



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న పవర్లూం కార్మికులు, యజమానులు,అసాములు, వైపని, వార్పిన్ కార్మికుల ఆధ్వర్యంలో ప్రజా సంఘా లను కలుపుకొని జేఏసీగా 8వ రోజు రిలే నిరాహార దీక్షలకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జు వేణు సందర్శించి వారికి మద్దతును తెలియజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 2001 నుండి 2007 మధ్య కాలంలో వందలాది కార్మికుల మరణాలకు చలించి మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు 50% విద్యుత్ సబ్సిడీ ఇవ్వడం వలన సిరిసిల్లలో పవర్ లూమ్ వస్త్ర పరిశ్రమ సంక్షోభ నివారణ జరిగిందన్నారు. తదనంతర కాలంలో 2017 సంవత్సరంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మెరుగైన ఉపాధి అవకాశాల కోసం బతుకమ్మ చీరలు ఇచ్చి బతుకులు బాగు చేస్తామని,కుటీర పరిశ్రమగా ఉన్న దానిని ఎస్ఎస్ఐ యూనిట్స్,మ్యాక్స్ సంఘాలు పెట్టి ఇండస్ట్రియల్ గా మార్చి,4 రూపాయల కేటగిరిని 8 రూపాయలుగా చేసి విద్యుత్ సబ్సిడీ లేకుండా 10 హెచ్పిల నిబంధనలతో ఫోర్త్ కేటగిరి నుండి మూడవ కేటగిరిగా మార్చడం వలన ఏడు నెలలుగా వస్త్ర పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థకమైనదని అన్నారు. నూలు డిపో,వర్కర్ టు ఓనర్ పథకం అమలు కాక,నేతన్న బీమా,త్రిఫ్ట్ పథకం,నేతన్న చేయూత ఉంటదో ఉండదో తెలియక అయోమయ స్థితిలో కార్మికులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు,కలెక్టర్ కు,జౌళి శాఖ ఉన్నతాధికారుల కు,సంబంధిత మంత్రులకు విన్నపాలు చేసినా ఏడు నెలల నిరీక్షణ ఇంకా ఫలించడం లేదంటే పేదల ప్రభుత్వానిగా చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని విచారం వ్యక్తం చేస్తున్నాం.ప్రభుత్వం ఈ సంక్షోభ సమయంలో కార్మికులకు రావలసిన 2023 యారన్ 10% సబ్సిడీని వెంటనే అందించి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.అదేవిధంగా విద్యుత్ సమస్యను పరిష్కరించి గతంలో మాదిరిగానే విద్యుత్ సబ్సిడీని కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

## గీతా కార్మికుడికి గాయాలు

సూర్య, హుజురాబాద్ రూరల్

హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామంలో చింత రమేష్ అనే గీతా కార్మికుడు సోమవారం ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి పడి గాయపడ్డాడని గ్రామస్తులు తెలిపారు. వెంటనే అతడిని హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

## గుండారం గ్రామ ప్రజల అభిమానం వెలకట్టలేనివి

సూర్య, సెంటినరీ కాలనీ



గుండారం గ్రామ ప్రజల అభిమానం వెలకట్టలేనిది అని సన్మాన గ్రహీతలు అన్నారు. ఇటీవల బదిలీపై వెళ్లిన గుండారం గ్రామ కార్యదర్శి గర్రెపల్లి నరేష్, పచ్చిక స్వరూప, ముక్త సతీష్, తడండ్ల మల్లయ్య లు పేర్కొన్నారు. బదిలీపై వెళ్లిన వారిని గుండారం గ్రామ మాజీ పాలకవర్గం మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో వారికి ఘన సన్మానం మండల తహసీల్దార్ ఆరిపోద్దిన్, డిప్యూటీ తహసీల్దార్ సుధాటి కోటేశ్వరరావు, తాజా మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు, పిడుగు నరసయ్య, ఆకుల గట్టయ్య, తాజా మాజీ ఉపసర్పంచ్ రాచకొండ గట్టయ్య మరియు ప్రముఖుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నడూ మర్చిపోని విధంగా ఇంత బ్రహ్మాండంగా సన్మానం చేయడం మా పూర్వ జన్మ సుకృతమని అన్నారు. సామాన్యంగా ఏదో చిన్న చిన్నగా సన్మానాలు చేస్తారు కానీ ఇంత పెద్ద ఎత్తున ప్రజల సమక్షంలో సన్మానం పొందడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. గర్రెపల్లి నరేష్ మాట్లాడుతూ గుండారం గ్రామ ప్రజలు తనపై చూపిన అభిమానానికి ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగం చేసిన అన్ని రోజులు గ్రామ ప్రజల సహకారం ఎంత ఉందని స్పష్టం చేశారు. అలాగే ఉపాధ్యాయులు మల్లయ్య, పచ్చిక స్వరూప, సతీష్ లు మాట్లాడుతూ గత పాలకవర్గం పాఠశాలకు ఎంతో సహకరించిందని, అలాగే గ్రామ ప్రజలు సైతం పూర్తి స్థాయిలో మద్దతు ఇచ్చారని అన్నారు. ప్రైవేట్ పాఠశాల దీరుగా తయారు చేయడం జరిగిందని అన్నారు. ఎన్నటికి కూడా గుండారం గ్రామ ప్రజల అభిమానాన్ని మర్చిపోమని అన్నారు. ఈ కార్యక్రమంలో అరిసె ఎల్లయ్య, జంగిలి అంజి, అవునూరి భాగ్య, గోస్కుల రామక్క, సుంకు వెంకటేష్, పిల్లి చంద్రయ్య, ఏలువక సతీష్, మూదం కొమురయ్య, రాచకొండ భీమరాజు, పిడుగు శంకర్, బొల్లెపల్లి శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివరాహస్వామి క్షేత్రంలో భక్తులకు మొక్కల పంపిణీ

సూర్య, సెంటినరీ కాలనీ

కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ ఆదివరాహస్వామి పుణ్యక్షేత్రంలో అభయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఆలయానికి స్వామి వారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ ట్రస్టు చైర్పర్సన్ వెల్ది కవిత అనంత రాములు మాట్లాడుతూ.. ఆదివరాహస్వామి వారి క్షేత్రంలో వచ్చిన భక్తులకు మొక్కలు పంపిణీ చేయడం చాల సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద తప్పనిసరిగా మొక్కలు నాటాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు రామానుజం చారి, హర్షవర్ధన్ చారి, మాజీ ఆలయ డైరెక్టర్లు బొజ్జ నర్సింహాచారి, కొలిపాక లక్ష్మి లతో పాటు వెల్ది అనిల, రామిళ్ళ సతీష్, వెంకన్న పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతులు చేపట్టిన అధికారులు

సూర్య,రాయికల్



రాయికల్ - రామజీపేట బ్రిడ్జి దగ్గర రోడ్డు అసంపూర్తిగా పనులు జరిగి ప్రజలకు ఇబ్బందిగా మారడంతో రాయికల్ మున్సిపల్ అధికారులు మరమ్మత్తు పనులను చేపట్టారు.ఈ సందర్భంగా రోడ్డును ట్రాక్టర్ తో చదును చేయించి,మరమ్మత్తు పనులు చేయించారు.ఇట్టి పనులను చైర్మన్ మోర హనుమాన్ లు,వైస్ చైర్మన్ గంధ్ర రమాదేవి, కమీషనర్ చిరంజీవి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో స్థిరంగా 17.81 టీఎంసీల నీరు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

సూర్య-గోదావరిఖని:



అంతర్గాం మండలంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు లోకి ఎగువ నుంచి 16,081 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా, నంది పంప్ హౌస్, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై ద్వారా అదే స్థాయిలో నీటిని పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రస్తుతం ప్రాజెక్టు లో స్థిరంగా 17.81 టీఎంసీల నీరు నిల్వ ఉందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ ను సందర్శించి నీటి నిల్వల పై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సోమవారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి కడెం ప్రాజెక్టు నుంచి 8 వేల 203 క్యూసెక్కులు , స్థానిక క్యాచ్ మెంట్ ఏరియా నుంచి 7 వేల 879 క్యూసెక్కులు మొత్తం 16,081 క్యూసెక్కుల వరద ఇన్ ఫ్లో వస్తుండగా, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై కు 331 క్యూసెక్కుల నీటిని, నందీప్ పంప్ హౌస్ ద్వారా 15 వేల 750 క్యూసెక్కుల వరదను ఎత్తిపోస్తున్నామని, ప్రాజెక్టులో మొత్తం 17.81 టీఎంసీల నీటి నిల్వ స్థిరంగా ఉందని వివరించారు. ఇక్కడి రిజర్వాయర్ కు సంబంధించిన 62 గేట్లు మూసి ఉన్నాయని, ప్రాజెక్టు దగ్గర అధికారులు 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు వరదను అంచనా వేస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.